

## వైభవ్ విధ్వంసక శతకం.. గుజరాత్‌ను చిత్తుగా ఓడించిన రాజస్థాన్

ఐపీఎల్ 18వ సీజన్ ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన రాజస్థాన్ రాయల్స్(Rajasthan Royals) భారీ విజయం సాధించింది. 210 పరుగుల లక్ష్యాన్ని 15.5 ఓవర్లలోనే ఛేదించింది. 14 ఏళ్ల ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(101) విధ్వంసక సెంచరీతో కదంతొక్కగా.. యశస్వీ జైస్వాల్(70 నాటౌట్) సూపర్ హాఫ్ సెంచరీతో విరుచుకుపడ్డాడు. తొలి వికెట్‌కు 166 రన్స్ జోడించి రాజస్థాన్ విజయానికి పునాది వేశారిద్దరు. వైభవ్ ఔటయ్యాక రియాన్ పరాగ్(32 నాటౌట్) ధనాధన్ ఆడి లాంఛనం ముగించాడు. దాంతో, 18వ ఎడిషన్‌లో మూడో విజయం సాధించిన రాజస్థాన్ పాయింట్ల పట్టికలో సన్‌రైజర్స్‌ను కిందికి నెట్టేసి 8వ స్థానానికి ఎగబాకింది. ఐపీఎల్ చరిత్రలో రాజస్థాన్ రాయల్స్‌కు కలకాలం గుర్తిండిపోయే రోజు ఇది. రికార్డు పుస్తకాల్లో 14 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ(101) పేరు నిక్షిప్తమైంది. గుజరాత్ టైటాన్స్ బౌలర్లను ఉతికారేస్తూ సిక్సర్లతో రెచ్చిపోయిన ఈ చిచ్చరపిడుగు మెరుపు శతకంతో చెలరేగాడు. దాంతో, రాజస్థాన్ కొండంత లక్ష్యాన్ని అలవోకగా కరిగించి 8 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది.


# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
మంగళవారం
29.04.2025

సంపుటి : 15 సంచిక: 230
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్


## కర్రెగుట్టపై బీర్ బాంబులు

- గుర్తించిన భద్రతా బలగాలు
- 7వ రోజు కొనసాగిన కూంబింగ్
- సైనికులే లక్ష్యంగా ఐఈడీలు అమర్చిన సైనికులు



**చట్టం, భద్రాచలం:** ఆపరేషన్ కగార్ లో భాగంగా కీలకమైన కర్రెటుట్టను స్వాధీనం చేసుకునేందుకు భద్రతా దళాలు ప్రయత్నిస్తున్నాయి. ఇందుకోసం ఏడు రోజులుగా కూంబింగ్ జరుగుతోంది. ఏప్రిల్ 28న భద్రతా బలగాలు బీర్ బాటిల్ బాంబును, దానికి అమర్చిన వైరును కనుగొన్నాయి. కర్రెగుట్ట కొండలు 290 కిలోమీటర్ల పొడవు ఉంటాయి. ఇది అనేక చిన్న కొండల శ్రేణి. కర్రెగుట్ట కొండలు ఛత్తీస్గఢ్, మహారా ష్ట్ర, తెలంగాణ అంతటా విస్తరించి ఉన్నాయి. ఛత్తీస్ ఘడ్ లోనే ఇది కాంకేర్ నుంచి బీజాపూర్ వరకు వ్యాపించి ఉంది. ఇక్కడ హిడ్మా, దేవాలాంటి నాయకులు షెల్టర్ ఏర్పర్చుకొని ఉంటారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ఈ నక్సల్ ఆపరేషన్లో, ఒక వైపు సైనికులు నక్సలైట్లతో పోరాడుతుండగా, మరోవైపు అనేక మంది భద్రతా దళాల సిబ్బంది మందుపాతరలను తొలగించే పనిలో ఉన్నారు. సైనికులను లక్ష్యంగా చేసుకుని నక్సలైట్లు 100 కి పైగా ఐఈడీలను అమర్చారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా భద్రతా దళాలు డ్రోన్ల సాయంతో కర్రెగుట్ట పై నిఘా ఉంచాయి. ఆపరేషన్ లో భాగంగా సోమవారం అడవిలోని చదును చేయని రోడ్డు నుంచి సైనికులు ఒక బీర్ బాంబును స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ గార్డ్స్, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ సైనికులు భూమి లోపల పాతిపెట్టిన బీర్ బాంబులను బయటకు తీస్తున్న వీడియో బయటపడింది. బాంబు పేల్చేందుకు ఏర్పాటు చేసిన వైర్ ను కూడా సైనికులు స్వాధీనం చేసుకున్నారు.

**24 మంది మావోయిస్టుల లొంగుబాటు**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 24 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఛత్తీస్గఢ్‌తో పాటు దేశం మొత్తాన్ని మావోయిస్టుల నుంచి విముక్తి చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా 24 మంది మావోయిస్టులు పోలీసుల ముందు సరెండర్ అయ్యారు. లొంగిపోయిన వారిలో 14 మందిపై మొత్తంగా రూ.28.50 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# ఖజానా ఖాళీ చేసి మాపై నిందలా?

- బీఆర్ఎస్ ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు
- కేసీఆర్ అభద్రతా భావంతో మాట్లాడారు
- రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం
- నేను సీఎం అయిన రెండో రోజే ఆయన గుండె పగిలింది
- రాష్ట్ర ఖజానాను లూటీ చేసింది ఆయన కాదా?
- కేసీఆర్‌పై మండిపడ్డ సీఎం రేవంత్‌రెడ్డి
- శాంతి చర్చల అంశంపై జానారెడ్డితో భేటీ



**చట్టం, హైదరాబాద్:** ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు. తాను సీఎం అయిన రెండో రోజు ఆయన గుండె పగిలిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అనర్థాలకు కేసీఆర్ ప్రధాన కారణమన్నారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేసింది ఆయన కాదా? అంటూ ప్రశ్నించారు. వరంగల్‌లో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మాటలపై తనదైన శైలిలో రియాక్ట్ అయ్యారు ముఖ్యమంత్రి. మాజీ సీఎం స్పీచ్ అంతా అక్కసుతో మాట్లాడినట్టు ఉందన్నారు. కేసీఆర్ సభకు ఎన్ని బస్సులు కావాలంటే అన్ని ఇచ్చామన్నారు. దానివల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందన్నారు. బస్సులు ఆపితే సభ ఆగిపోతుందా? అని అనుకునే ఆలోచన వారికి ఉందన్నారు. ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సభకు కనీసం బస్సులు కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. ఆదివారం సభలో కేసీఆర్ తన అక్కసు మొత్తాన్ని బయటపెట్టుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో చిట్ చాట్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా మీడియా మిత్రులు వేసిన కొన్ని ప్రశ్నలకు రిప్లై ఇచ్చారు. కేసీఆర్ స్పీచ్‌లో పస లేదని తేల్చారు. కేటీఆర్, హరీష్‌లను పిల్లగాళ్లు అని కేసీఆర్ అన్నారని, వారిని ఎందుకు అసెంబ్లీకి పంపిస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. చట్టం ప్రకారమే తాను నడుచుకుంటున్నానని, డిమాండ్లు వస్తున్నా, చట్టానికి వ్యతిరేకంగా అరెస్టులు చేయలేదన్నారు. చేసిన పనులు చెప్పుకోవడానికి కొంత వెనుకపడ్డామని, వాటిని స్పీడప్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచంలో ఇందిరాగాంధీకి మించిన యోధురాలు లేదన్నారు సీఎం. ఒక దేశాన్ని ఓడించిన చరిత్ర ఆమెకే చెల్లిందన్నారు. కేసీఆర్, మోడీ వారు అవసరాలకు అనుగుణంగా మాట్లాడుతారని వివరించారు. ఎన్నికల చివరి ఆరు నెలలు నా పాలనపై చర్చ జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను స్ట్రీమ్ లైన్ చేస్తున్నామని తెలిపారు. తాను ఇంకా రెండు దశాబ్దాలపాటు రాజకీయాల్లో ఉంటానన్నారు.

**జానా రెడ్డితో భేటీ**

ప్రజలు మాకు పదేళ్లు అవకాశం ఇస్తారన్నారు. బీఆర్ఎస్ చేసిన విధ్వంసాన్ని రెడీ చేయడానికి ఏడాది సమయం పట్టిందన్నారు. తనకు ,రాహుల్‌గాంధీ మధ్య మంచి రిలేషన్ ఉందని, దీనిపై విపక్షాలు చేస్తున్న పుకార్లను ఎవరూ నమ్మాల్సిన అవసరం లేదన్నారు. పార్టీలో నేతలు ఓపిగ్గా ఉంటే పదవులు అవే వస్తాయన్నారు ముఖ్యమంత్రి. ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే నష్టపోతారని చెప్పుకొచ్చారు. పనిలో పనిగా కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డితో భేటీ వివరాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. శాంతి చర్చల అంశంపై పార్టీ హైకమాండ్‌కి సమాచారం ఇస్తామన్నారు. పార్టీ ఏం నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉండాలన్నారు. అధిష్టానానికి పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని, ఆ వ్యవహారమంతా జానారెడ్డి, కేకే చూస్తున్నారని చెప్పుకొచ్చారు.

## పేదలందరికీ ఇండ్లు ఇస్తాం

- 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం
- అత్యంత పేదవారికే మొదటి ప్రాధాన్యత
- భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్
- ధరణి ఫలితమే కేసీఆర్ ను ఓడించింది
- ఎల్కతుర్తి భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి



**చట్టం, హనుమకొండ:** పటిష్ఠమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసిందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి అధికారి కూడా రైతు కుటుంబం నుంచే వచ్చినవారే ఉంటారు. వారి కష్టాలు తెలుసు కాబట్టి వాళ్లను ఇబ్బంది పెట్టకుండా సమస్య పరిష్కరించాలి. ఈ ప్రభుత్వం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తొలి విడతలో అత్యంత పేదవారికి ప్రాధాన్యత ఇస్తున్నాం. విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.'' అని అన్నారు. భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ అవుతుందని, ధరణి ఫలితమే కేసీఆర్ ను ఓడించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సామాన్యుల కోరిక మేరకు అంబేద్కర్ జయంతి రోజున చట్టాన్ని తీసుకువచ్చామని మంత్రి గుర్తు చేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మండలం పైలట్ ప్రాజెక్టు ఎంపిక చేసి అమలు చేస్తామన్నారు. అధికారులు ఎవరు తప్పు చేసిన శిక్షించే అవకాశం చట్టంలో ఉందని తెలిపారు. రూపాయి ఖర్చు లేకుండా రెవెన్యూ అధికారులే ఇంటికి వచ్చి సమస్యలని పరిష్కరిస్తారని మంత్రి పొంగులేటి తెలిపారు.

## రోజంతా కీలక భేటీలు

- ప్రధాని మోదీతో రక్షణ మంత్రి రాజ్ నాథ్, సీడీఎస్ అనిల్ చౌహన్, అజిత్ ధోబాల్ సమావేశం
- పార్లమెంట్ ప్రాంగణంలో డిఫెన్స్ స్టాండింగ్ కమిటీ కూడా భేటీ
- ఉగ్రదాడిపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చ



**చట్టం, న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి పార్లమెంట్ ప్రాంగణంలో రక్షణ వ్యవహారాలపై స్టాండింగ్ కమిటీ సమావేశమైంది. దీనికి ఎంపీలు రాధా మోహన్ సింగ్, రాహుల్ గాంధీ, విష్ణుపాల్ రే, జగన్నాథ్ సర్కార్, శక్తి సింగ్ గోహిల్, సంజయ్ సింగ్ తదితరులు హాజరయ్యారు. సోమవారం ఉదయం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ భేటీ అయ్యారు. పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. దీనికి ముందు భారత్ తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు రాజ్‌నాథ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహన్ ఆదివారం భేటీ అయ్యారు. ఆ సమావేశంలో మన సైన్యం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ వివరాలను రక్షణమంత్రి ప్రధానికి వివరించారు. మోదీతో భేటీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ కూడా పాల్గొన్నారు.


## తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే



చట్టం: కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, బీఆర్ఎస్ నేతలు జేబులు నింపుకొన్నారు. బీఆర్ఎస్ నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోంది" అని ఉత్తమ్ అన్నారు.

## మేం అనుకుంటే మీ కంటే డబుల్ మీటింగ్ పెడతాం

- కాంగ్రెస్ ను విలన్ అంటున్న కేసీఆర్ ది నోరు కాదు.. మోరి
- సోనియా కాళ్లు మొక్కిన విషయం మరిచిపోయినవా?
- తెలంగాణను మొత్తం దోచుకుతిన్నరు మీరు
- దళితుడిని సీఎం చేస్తానని దగా చేశారు
- మేం అనుకుంటే నల్లగొండలో నీకంటే డబుల్ మీటింగ్ పెడతాం
- త్వరలో ధరణి మోసాలు అన్నీ బయటపడతాయి
- తెలంగాణ.. బీఆర్ఎస్ సొంతం కాదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కామెంట్స్



**చట్టం, నల్గొండ:** బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అసలు కేసీఆర్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదంటూ విమర్శించారు కోమటిరెడ్డి. నల్గొండ కలెక్టరేట్ లో అదనపు బ్లాక్ కు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణకు కాంగ్రెస్ విలన్ అని కేసీఆర్ అంటున్నాడు. సోనియా గాంధీ కాలు మొక్కాడు కేసీఆర్. కేసీఆర్ నీది నోరా.. మోరీనా?, తెలంగాణను మొత్తం దోచుకుతిన్నారు. దళితుడిని సీఎం చేస్తానని , మూడెకరాలు ఇస్తానని మోసం చేయలేదా ?, కేసీఆర్.. మేం అనుకుంటే నల్లగొండలో నీకంటే డబుల్ మీటింగ్ పెడతాం. ధరణితో ఏం మోసాలు చేశారో అన్నీ బయటపడతాయి' అని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు.

**తెలంగాణ.. బీఆర్ఎస్ సొంతం కాదు**

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ సొంతం కాదనే విషయం తెలుసుకుంటే మంచిదని విమర్శించారు. 'వందల కోట్ల అవినీతి సొమ్ముతో మీటింగ్ పెట్టుకున్నారు. జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు ఉత్తమ్, కొమటిరెడ్డి సీఎం స్థాయి నాయకులు. ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారంటే నవ్వుకుంటున్నారు. నిన్ను ఫాంహౌస్ కు ఎందుకు పరిమితం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదు. దమ్ముంటే రా.మీరు నిర్మించిన ప్రాజెక్టులు ఎందుకు కూలిపోతున్నాయి. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు ఎలా దోచుకున్నారో లెక్కలు చెప్తున్నాం. వెయ్యి జన్మలు ఎత్తినా బీఆర్ఎస్ అధికారంలోకి రాదు. బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. పదేళ్లలో జిల్లా అభివృద్ధి కుంటుపడింది. జిల్లాలో రైతులకు మేలు జరగలేదు. బీఆర్ఎస్ ఆగం చేసిన తెలంగాణను కాంగ్రెస్ గాడిలో పెడుతోంది. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో మంచి జరుగుతుంది. కానీ బీఆర్ఎస్ కుటుంబ పాలనలో కాదు. తెలంగాణ కోసం కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి పదవిని త్యాగం చేశారు.

## ప్రభుత్వాన్ని వెంటాడుతాం

- రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుంది
- గులాబీ దండు మరిన్ని పోరాటాలకు సిద్ధమవ్వాలి
- ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం
- టెలీ కాన్ఫరెన్స్ లో కార్యకర్తలతో కేటీఆర్ కామెంట్స్
- జిమ్‌లో వర్కౌట్ చేస్తుండగా గాయం
- కొన్ని రోజులు రెస్ట్ తీసుకోనున్నట్లుగా ప్రకటన



**చట్టం, హైదరాబాద్:** తెలంగాణలో తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయేనని, రజతోత్సవ సభకు లక్షలాదిగా వచ్చిన ప్రజలు చెప్పిన సందేశం ఇదేనని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తితో ఆదివారం జరిగిన రజతోత్సవ సభపై నాయకులు, కార్యకర్తలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ''రజతోత్సవ సభ విజయవంతం చేసిన తెలంగాణకు ధన్యవాదాలు. దేశ రాజకీయ చరిత్రలో అతిపెద్ద సభల్లో ఒకటిగా నిలిచిపోతుంది. నిన్నటి సమావేశం రజతోత్సవ కార్యక్రమాలకు ప్రారంభం మాత్రమే. ఇకపై తానే ముందుండి పోరాడతానని కేసీఆర్ ప్రకటించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి. రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సమయం ఇచ్చాం. ఇకపై ప్రతి అంశంపై ప్రభుత్వాన్ని వెంటాడుతాం. ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం''అని కేటీఆర్ అన్నారు.

**జిమ్ లో గాయం..**

జిమ్‌లో వర్కౌట్ చేస్తుండగా కేటీఆర్‌కు గాయమైంది. కొన్ని రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. వైద్యుల పర్యవేక్షణలో రికవరీ అవుతున్నట్లు పేర్కొన్నారు. త్వరగా కోలుకొని రోజువారీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

## గ్రూప్ 1 తీర్పుపై అప్పీలు దాఖలు చేసిన టీజీపీఎస్సీ

- సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ అప్పీలు
- బుధవారానికి వాయిదా వేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు
- తప్పడు ప్రమాణ పత్రాలతో పిటిషన్ దాఖలు చేసిన గ్రూప్ -1 అభ్యర్థులకు రూ.20వేల జరిమానా
- వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశం




**చట్టం, హైదరాబాద్:** తెలంగాణలో గ్రూప్ 1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ అప్పీలు దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై సీజే ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టనుంది. గ్రూప్ 1 నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై ఇటీవల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీజే ధర్మాసనంలో టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేసింది. సీజే ధర్మాసనంలో అప్పీలు దాఖలు చేసినట్లు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది సింగిల్ బెంచ్‌కు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై సోమవారం జరగాల్సిన విచారణను జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు బుధవారానికి వాయిదా వేశారు.

**తప్పుడు పత్రాల పిటిషన్..**

తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్ దాఖలు చేసిన గ్రూప్ 1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు రూ.20వేల జరిమానా విధించింది. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ మొత్తం 19 మంది పిటిషన్ దాఖలు చేశారు. మెమోకు, వెబ్‌సైట్‌లోని మార్కులకు తేడాలున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. రీవాల్యుయేషన్ చేసి మార్కులు పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సోమవారం విచారణ చేపట్టారు. పిటిషనర్లు తప్పుడు ప్రమాణ పత్రాలు దాఖలు చేశారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ప్రాథమిక వివరాలను పరిశీలించిన న్యాయస్థానం.. అభ్యర్థులు తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని పేర్కొంది. వాస్తవాలను దాచిపెట్టి కోర్టును తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్లపై చర్యలు తీసుకోవాలని జ్యుడీషియల్ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది

# జీవం పోసే డాక్టర్లు జీవం తీస్తుంటే ప్రశ్నించేది ఎవరు

- మానవ హక్కులను కాలరాస్తున్నరా బంధువులు

**చట్టం రామగుండం :** గోదావరిఖని పట్టణ నడిబొడ్డున ఏర్పాటైన మమత హాస్పిటల్ పేరు ఒకవైపు మంచి ట్రీట్మెంట్ ఇస్తున్నారని డాక్టర్లు ప్రజల రోగాలకు అనుగుణంగా ట్రీట్మెంట్ ఇస్తున్నారని పేరు వచ్చినప్పటికీ మరొక భయంకరమైన సత్యం పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీలో బయటపడిన వైనం. దీనిపై ఆసుపత్రి డాక్టర్ల బృందం మాట్లాడిన హెచ్చరికల ప్రభావం వింటుంటే శరీరం గగుర్పాటుకు గురవుతుంది అని చెప్పుకోవచ్చు. వివరాల్లోకి వెళితే.... మమత హాస్పిటల్ కి అనుబంధంగా ఆల్ట్రా స్కానింగ్ మిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ మిషన్ కు సంబంధించి డాక్టర్ షాహిన్ అనే పేరుతో రిజిస్ట్రేషన్ చేపించారు ఇందులో తెలంగాణ ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ ద్వారా సదరు స్కానింగ్ డాక్టర్లు తల్లి గర్భంలో బేబీ పెరుగుదల ఎలా ఉంది? ఆరోగ్యంగా ఉందా ఏమైనా సమస్యలున్నావా అని తెలుసుకొని చెప్పాల్సి ఉంది. కానీ ఈ ఆస్పత్రిలో మాత్రం తల్లి గర్భంలో బేబీ ఆడనా మగనా అనే నిర్ధారణ చేసి చెబుతూ వేల వేల రూపాయలు సదరు అభ్యర్థుల నుండి గుంజుకుంటున్నారు. ఇది చట్టరీత్యా నేరం అని ప్రభుత్వం ఫ్లెక్స్ ద్వారా పోస్టర్లు వేసినప్పటికీ ఈ నిర్వాహకులు మాత్రం డబ్బు అధికంగా సంపాదించుకోవాలి అనే పద్ధతిలో ఉన్నారు. ఇందులో ఉండే డాక్టర్లు రాజకీయ పలుకుబడి ఉన్న డాక్టర్లు అధికంగా డబ్బున్న డాక్టర్లు. మాఫియా గ్యాంగ్ లను మెయింటైన్ చేసే డాక్టర్లు ఒక్కటై స్కానింగ్ సెంటర్లో బేబీ ఆడ మగ అని చెప్పడంనేరం అని తెలిసిన ...ఒకవేళ చేస్తే తగిన చర్యలు తీసుకోబడతాయని ఉన్నప్పటికీ ఆ చట్టాలను




పక్కనపెట్టి వీరు రూపొందించిన దౌర్జన్యకరమైన చట్టాలతో నిజనిర్ధారణ చేస్తూ డబ్బులు సంపాదించుకున్నవైనాన్ని కొంతమంది తెలుసుకొని ఆ విషయాన్ని జిల్లా కలెక్టర్కు,జిల్లా వైద్యాధికారికి,రాష్ట్ర వైద్యాధికారికి ఫిర్యాదులు చేయడం జరిగింది. అలా అనేక ఫిర్యాదులు వచ్చిన తర్వాత పెద్దపెల్లి జిల్లా వైద్యాధికారి ఈనెల 26న మమత హాస్పిటల్ కి జిల్లా కలెక్టర్ అనుమతితోనే ఆకస్మిక తనిఖీకి వచ్చారు. తనిఖీలో స్కానర్ యంత్రం ఎక్కడ ఉంది? డాక్టర్ ఎవరు? ఎవరు ఎవరు దీన్ని నిర్వహిస్తున్నారు అని ప్రశ్నించగా, అందులో ఉండే సదరు డాక్టర్లు డాక్టర్ నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి,బంగి అనిల్ కుమార్ మాజీ మేయర్, నిర్వాహకులైన నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి అనుచరులు ఆసుపత్రికి వచ్చి బెదిరిస్తూ మీరేం చేసుకుంటారో చేసుకోండి అని తిట్టి అవమానపరిచి డాక్టర్ నాగిరెడ్డి, నేను ఇప్పుడు ఇక్కడే చంపేస్తాం నువ్వేం చేస్తావు ఎవరితో చెప్పుకుంటావో,అని బెదిరిస్తూ నాన్న బూతు పద జాలంతో తిట్టి అవమానపరిచారు. అదే సమయంలో తనిఖీ స్థలంలో ఆర్డీవో ఎమ్మార్వో ముందు డాక్టర్ వార్నింగ్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని అక్కడ ఉన్న ప్రజలు అంటున్నారు. స్కానింగ్ మిషన్ రిజిస్ట్రేషన్ లో డాక్టర్ షాహిన్ అనే పేరుతో రిజిస్ట్రేషన్ చేయబడింది కానీ ఎక్కడ డాక్టర్ లేదు కానీ డాక్టర్ దుర్గా రాణి పేరుతో బోర్డులు కనిపించాయి. కానీ డాక్టర్లు ఎవరికి కనిపించలేదు ఈ నిర్వాహకం ఇంత జరుగుతున్నా మాజీ మేయర్ సైతం ఒక డాక్టర్ గా అక్కడే ఉండి ఆవేశపూరితంగా మాట్లాడి అవమానపరచడం చూస్తుంటే నేను మాజీ మేయర్ ను నాకు రాజకీయ అండ ఉంది నన్ను ఎవరు ఏమి చేయ లేరు అనే గర్వంతో మాట్లాడిన మాటలు హాస్యాస్పదం. ఈ విషయంలో సదరు జిల్లా డాక్టర్ను ప్రశ్నించగా అసలు రాహుల్ ఆస్పటల్ కూడా రిజిస్ట్రేషన్ పర్మిషన్ లేదని కచ్చితంగా తేల్చి చెప్పారు ఇలా స్పెషలైజేషన్ డాక్టర్లుగా బోర్డులు పెట్టుకొని ప్రజలను ఈ రకంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వీరి వింత చేష్టలు వీళ్ళ అహంకారాలు వీళ్ళ మోసపూరితమైన మాటలు వీరి వెనుక ఉన్న మాఫియా గ్యాంగుల ధైర్యాలు బయటకు వస్తున్నాయని ప్రజలు గమనిస్తున్నారు.ఇంత తతంగం జరిగిన ఇందులో కొందరు ముఖ్యమైన వ్యక్తులు కీలక పాత్ర వహిస్తూ రాజకీయ అండతో మాకు ఏమీ కాదు మా వారు ఎవరిని చంపిన రెండు మూడు నెలల్లో బెయిల్ పైన బయటికి వస్తారు అంటూ సదరు సలహాదారులు వాక్యానించుతున్న తీరును ప్రజలు గమనించారు. అనారోగ్యంతో ఆకస్మిక ప్రమాదాలతో ఇతరత్రా రోగ బాధలతో ఈ డాక్టర్ దగ్గరికి వెళ్తే మా వాళ్ళు బతుకుతారు డబ్బులు ఎంత ఖర్చైనా మేము భరించుకుంటాము మా వారి ప్రాణాలను కాపాడుకుంటామని ధీమాతో వీరి దగ్గరికి వస్తే వీరు ఇంటర్నల్ గా అంతర్గతంగా చేస్తున్న మోసపూరితమైన వైద్యానికి ఇదొక నిదర్శనం అనేది ఈ ప్రాంత ప్రజలు గమనించి వీరికి తగిన గుణపాఠం చెప్పాలని మేధావులు యువజన సంఘాలు మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు సంఘటిత అసంఘటిత కార్మిక సంఘాలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే చొరవతో CMRF చెక్కు పంపిణీ



**చట్టం రామాయంపేట :** రామాయంపేట మండలం దంతపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జేమ్లా తాండ లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో 7,500 రూపాయల విలువ గల చెక్కును పాల్తోత్ నిర్మల, శంకర్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదల పాలిటీ పెన్నిదనీ కొనియాడారు. దీనికి సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మెగావత్ పాండు నాయక్, బన్సీ రాథోడ్, శీను, మదన్, రామచందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కోకో టీం కోచ్ గా టేకుమల్ల వెంకటేష్




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర కొ కో టీం కి ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న టి వెంకటేష్ నియమితులయ్యారు. ఏప్రిల్ 30 నుండి మే 5 వరకు ఢిల్లీలో చత్రపతి శివాజీ స్టేడియంలో జరిగే జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 కో కో పోటీలకు తెలంగాణ నుండి పాల్గొనే బాలుర కొ కొ టీం కు కోచ్ గా వ్యవహరిస్తారు. సిద్ధిపేట జిల్లా డి ఐ ఈ ఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తరపున మన సిద్ధిపేట నుండి జాతీయ స్థాయి పోటీలకు కోచ్ గా వ్యవహరించడం సిద్ధిపేట జిల్లాకు ఎంతో గర్వ కారణమని తెలిపారు. సిద్దిపేట జిల్లా అండర్ 19 ఎస్.జి.ఎఫ్ కోఆర్డినేటర్ సమ్మయ్య మాట్లాడుతూ వెంకటేష్ సిద్దిపేట జిల్లా అండర్ 19 పోటీల నిర్వహణలో కీలక పాత్ర పోషించాలని ఇలాగే అంచలంచెలుగా పైకి ఎదగాలని కోరారు. తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కనక చంద్రం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సిద్ధిపేట జిల్లా తరపున జాతీయస్థాయిలో పోటీలో పాల్గొనడానికి ఎంతో కృషి చేశాడని వెంకటేష్ క్రీడలలో ఎంతో ఆసక్తిని చూపుతారని ఇదే ఆసక్తితో ఉన్నత స్థానాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర కళాశాల ఎఫ్ ఎ సి ప్రిన్సిపల్ దేవయ్య, సిద్ధిపేట జిల్లా గెజిటెడ్ లెక్చరర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి నగేష్, సీనియర్ అసిస్టెంట్ విట్టల్, యాదగిరి, వెంకటరమణ, స్పోర్ట్స్ ఇంచార్జ్ అశోక్, తదితరులు పాల్గొని అభినందించారు.

## ఆ మూడు కిలోలు ఎక్కడ?!

- నిద్రపోతున్న జిల్లా అధికార గణం!
- ఆమ్య ఆమ్యాలతో క్రింది సాయి అధికారులు



**చట్టం రామాయంపేట :** ఆరుగాలం కష్టపడి ఎన్నో ప్రయాసలకు ఓర్చి పంటకి ఏమన్నా అయితే తన బిడ్డకు తనకు ఏమో అయినట్టు ఫీల్ అయ్యే రైతులు పంట పండించినాక కాస్త అయోమయానికి గురిచేసి మళ్లీ ఒక కిలో తాలు అని, రెండవ కిల తరుగు , మూడవ కిల ఎందుకో తెలవదు ఆపై 300 గ్రాములు సంచి అని పూర్తిగా రైతును లూటీ చేస్తున్నారు. స్పందించాల్సిన అధికార గణం స్పందించగా గుట్టు చప్పుడు కాకుండా కింది స్థాయి అధికారులు లను బలి చేయడం ఎంతవరకు సమంజసం? పిడి స్తాయి అధికారులు వెంటనే స్పందించి వీటికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది కావున ప్రెస్ మీట్ పెట్టి రేపు స్పందించ గలరని రైతులు కోరుచున్నారు గత ప్రభుత్వం చేసే తప్పు ప్రస్తుత ప్రభుత్వం చేయకపోతే తప్పులేదు అంటే అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది . రైతులను ఉక్కిరిబిక్కిరి చేయడమే ప్రధాన లక్ష్యం వారికి టాపర్లు ఎక్కడున్నాయో, సంచులు ఎక్కడున్నాయో, అవి వెతుక్కునేసరికి వారి స్టామినా అయిపోతుంది అందుకోసం అధికార యంత్రాంగం ఎంత పటిష్టంగా ఉండాలి అక్కడ పనిచేస్తున్న ఏపిఎం స్థాయి అధికారి పనిచేయడం లేదా? కావున అధికారులు ఎక్కడికక్కడ పడిష్టంగా పనిచేయాలని రైతులు కోరుకుంటున్నారు మాయిచ్చరు 17 అని చెప్పడమే గాని అది పది వచ్చేవరకు తీసుకునేది లేదు అంటే ప్రభుత్వం ఒకటి చెప్తే ఇంకొకటి అమలయితుంది అంటే ఈ నంతటికి కారణమైన ఆఫీసరు లోపాయి కారి ఇది రైస్ మిల్లుల ఒత్తిడే కదా! ఒప్పందమే కదా?

## ఇందిరమ్మ కమిటీ సభ్యులను శాలువాతో సత్కారం

**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని భైంసా పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భైంసా మండలంలోని కొత్తల్గం గ్రామం ఇందిరమ్మ కమిటీ సభ్యులను సోమవారం ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ ఆధ్వర్యంలో ఎన్నిక చేశారు. అనంతరం నారాయణరావు పటేల్ కు శాలువాతో సత్కరించారు. గ్రామంలో ఉన్నటువంటి అర్హులకే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని ఇలాంటి అవకతవకలు జరగకుండా అవినీతికి పాల్పడకుండా పని చెయ్యాలి అని ఇందిరమ్మ కమిటీ సభ్యులను సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే, మాజీ ఎంపీపీ రామచంద్ర రెడ్డి, ఆనంద్ రావు, బోజన్నా,N సంబ్బు, సుమేక్ అషిఫ్, తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ



**చట్టం న్యూస్, సిద్ధిపేట అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన సోనియా గాంధీ ని, కాంగ్రెస్ పార్టీని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు విమర్శించడం సిగ్గుచేటు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీని విలన్ అని మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు అధికారం పోగానే మతిభ్రమించిందని అందుకే ఇలా మాట్లాడుతున్నారు అని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ఉద్యమంలో మరణించిన అమర వీరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన దేవత సోనియా గాంధీ అని అన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకుంటే ఇప్పటికీ వచ్చేది కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తర్వాత కెసిఆర్ కుటుంబం సభ్యులతో కలిసి సోనియాగాంధీ కి సాష్టాంగ నమస్కారం చేసిన విషయాన్ని మరిచిపోయారా అన్నారు. దేశంలో అత్యధికంగా పరిపాలించింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించి ఇప్పుడు కూడా అమలు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకునేందుకే వరంగల్ లో సభ నిర్వహించిందని అన్నారు. వరంగల్ సభలో పార్టీ కోసం సేవ చేస్తున్న ఎమ్మెల్యే హరీష్ రావును అవమానించేలా కనీసం ఫ్లెక్సీలో ఫోటో కూడా పెట్టలేదు అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో మాట్లాడే స్వేచ్ఛ కూడా ఉండదని అర్థము అయిందని కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఉంటుంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు విమర్శలు చేయడం తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు అని అన్నారు. అధికారంలోకి వస్తామని కలలు కనడం మానుకోవాలి అని అన్నారు. మిమ్మల్ని నమ్మే స్థితిలో ప్రజలు లేరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు, పట్టణ యువజన అధ్యక్షులు మైనార్టీ స్టేట్ జనరల్ సెక్రెటరీ హర్షద్, వట్టి పెల్లి రాజిరెడ్డి, మాజీద్, దుర్గ ప్రసాద్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించండి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** గ్రామ రెవెన్యూ సదస్సులను సమగ్రంగా, సమయానుసారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహసీల్దార్లతో భూభారతి, రెవెన్యూ సదస్సులు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, వరి కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేసారు. గతంలో నిర్వహించిన సదస్సులు, గుర్తించిన సమస్యల వివరాలను మండలాల వారీగా తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పంచాయితీలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించి, భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సదస్సుల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికే అన్ని మండలాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. తహసిల్దార్లంతా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ, టార్పాలిన్స్, గన్ని బ్యాగ్స్ తదితర సౌకర్యాలు ఉండేలా పర్యవేక్షించాలన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో జిల్లాకు వర్ష సూచన ఉన్నందున, రైతులందరూ తమ ధాన్యాన్ని కాపాడుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా సందర్శించి, చెరువుల ఎఫ్ టిఎల్ హద్దులను గుర్తించాలన్నారు. చెరువులు ఆక్రమణలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తగినంత ఇసుకను అందుబాటులో ఉంచాలన్నారు. రెవెన్యూ భూ రికార్డులను స్కాన్ చేసి, డిజిటల్ రూపంలో భద్రపరచాలన్నారు. వేసవి నేపత్యంలో గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, భైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి, రెవెన్యూ అధికారులు సవిత, స్వాతి, ఈడిఎం నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌పై నుంచి పడ్డ యువకుడు.. పోలీసులే దాడి చేశారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు




**చట్టం, మెహిదీపట్నం :** పోలీసుల తనిఖీలను తప్పించుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కింద పడి యువకుడికి గాయాలైన సంఘటన హుమాయం నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫస్ట్ లాన్సర్ లో చోటుచేసుకుంది. సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ అహ్మద్ నగర్‌లోని ఫస్ట్ లాన్సర్‌లో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన సాజిద్ ఖాన్ తన ద్విచక్రవాహనంపై అటువైపుగా వచ్చాడు. అకస్మాత్తుగా పోలీసుల తనిఖీలను గమనించిన సాజిద్.. పోలీసుల నుంచి తప్పించుకుని వెళ్లాడు. ఈ క్రమంలో వేగంగా వెళ్తుండగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నంచేయగా.. ప్రమాదవశాత్తూ బైక్‌పై కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో సాజిద్ ముక్కుకు గాయమైంది. ఈ ఘటనపై నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్‌కు సాజిద్ ఫిర్యాదు చేశాడు. దీంతో మరుసటి రోజు ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ఆస్పత్రికి వెళ్లి సాజిద్‌ను పరామర్శించాడు. అయితే పోలీసులు తనపై దాడి చేశారని ఎమ్మెల్యేకు సాజిద్ ఫిర్యాదు చేశాడు. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే హుమాయూన్ నగర్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్‌కు ఫోన్ చేసి వివరణ కోరారు. అయితే సాజిద్ మాటల్లో నిజం లేదని.. తమ నుంచి తప్పించుకునే క్రమంలో ప్రమాదవశాత్తూ కింద పడిపోయాడని ఇన్‌స్పెక్టర్ చెప్పారు. ఇదే ఘటనపై యూట్యూబ్‌లోనూ అసత్య ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

## హనుమాన్ నామస్మరణతో మారుమోగిన కుభీర్



చట్టం, కుబీర్: నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రం లోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో సోమవారం 159 విశ్వశాంతి అష్టోత్తర శత కుండాత్మక 108 గుండాలతో హనుమాన్ మహా యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత హనుమదిక్ష పీఠాధిపతి శ్రీ దుర్గాప్రసాద్ స్వామి హాజరై కార్యక్రమాన్ని కొనసాగించారు. ముందుగా విఠల రుక్మమ్మాయి లకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం హోమం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాలాధారణ, నగర సంకీర్తన అర్చన, పూర్ణాహుతి నిర్వహించారు. హనుమాన్ దీక్ష స్వాములు హనుమాన్ నామస్మరణతో పాటలతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కార్యక్రమానికి హాజరై దుర్గాప్రసాద్ స్వామి ఆశీర్వచనాలను స్వీకరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేత




**చట్టం రామాయంపేట :** మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలో ఉన్నా సరోజిని నగర్ చెందిన మ్యాకల సాయి కిరణ్ కు కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ సర్పంచ్ షేక్ షరీఫ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ నాగరాజు, చందు యాదవ్, షేక్ రుక్మొద్దీన్, మేకల కార్తీక్, యూత్ అధ్యక్షుడు మైలారం సిద్ధ రాములు, పాపయ్య, పోచయ్య, చేతుల మీదుగా బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.

## దశదినకర్మకు 50 కిలోల బియ్యం అందజేత



**చట్టం రామాయంపేట :** మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలో ఉన్న భీమ్ రావుపల్లి గ్రామానికి చెందిన కొంగల రాజయ్య ఇటీవల మరణించారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు పి ఎస్ ఎస్ డైరెక్టర్ గజ్జల కుమార్, తోటి కార్యకర్తలతో కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరచి దిశదినకర్మకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కిష్ట రాములు కాపు నవీన్, కాపు సునీల్, వర్మ, మంగ రవీందర్, కొంగల రాజేష్, కొంగల కిష్టయ్య, అంజయ్య, కొంగల నర్సింలు, స్వామి, సత్యనారాయణ, కొంగల పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితి చాటుకున్న హోటల్ యజమాని



**చట్టం, నిజాంసాగర్ :** హోటల్ లో పడిపోయిన బంగారు నగలను బాధితులకు అందజేసి ఓ హోటల్ యజమాని తన నిజాయితిని చాటుకున్నాడు. పూర్తి వివరాలోకి వెళితే.. నిజాంసాగర్ మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ సమీపంలోని ఇమ్రాన్ హోటల్లో ఆదివారం సాయంత్రం ఓ మహిళ మిర్చిలు, బజ్జిలు కొనుగోలు చేసి వెళ్లిపోయారు. కొద్ది సేపటి తర్వాత హోటల్ యజమాని సయ్యద్ మొయిజ్ ఒద్దిన్ బంగారు చెవి కమ్మలు పడి ఉండటాన్ని గమనించారు. సుమారు అర్థ తులం బంగారు చెవి కమ్మలు ఉన్నట్లు నిర్థారణ చేసుకుని పోలీసులకు సమాచారం అందించారు. హోటల్ లో ఉన్న సీసి కెమెరాల ఆధారంగా మిర్చిలు, బజ్జిలు కొనుగోలు చేసిన మహిళా సదాశివ నగర్ మండలం కుప్రియల్ గ్రామానికి చెందిన సైదిగారి బాలవ్వ నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి వెళ్తూ హోటల్ లో మిర్చిలు కొనుగోలు చేసే క్రమంలో తన చెవి కమ్మలు పోగొట్టుకున్నట్లు నిర్థారించారు. దీంతో సోమవారం స్థానిక ఎస్ఐ శివకుమార్ ఆద్వర్యంలో పోగొట్టుకున్న మహిళకు చెవి కమ్మలను అప్పగించారు. అనంతరం హోటల్ యజమాని తన నిజాయితితో బంగారు నగలను అందజేసినందుకు బాధితురాలు కృతజ్ఞతలు తెలియజేసింది. అనంతరం హోటల్ యజమాని సయ్యద్ మొయిజ్ ఒద్దిన్ మాట్లాడుతూ.. తరచుగా మా హోటల్ లో చాల మంది సెల్ ఫోన్లు, బ్యాగులు మర్చిపోతూ ఉంటారని అన్నారు. సీసి కెమెరాల ఆధారంగా వాళ్ళను పిలిచి నిజాయితిగా వాళ్ళ వస్తువులను అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. హడావిడిలో కస్టమర్లు మరచిపోయిన వస్తువులను తిరిగి ఇవ్వడం తమ భాద్యత అని అన్నారు. దీంతో మండల ప్రజలు హోటల్ యజమానిని అభినందిస్తున్నారు.

## అంగరంగ వైభవంగా ఉగాది పురస్కారాల వేడుకలు

**చట్టం రామగుండం :** గోదావరిఖని మార్కండేయ కాలనీలోని, ఆదిత్య రెసిడెన్సి బ్యాంకెట్ హాల్లో, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాలోని పలు రంగాల వారికి ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్, సురభి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు పెద్దంపేట శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లయన్ డాక్టర్ సిహెచ్ కిషన్ రావు, సలహాదారులు లయన్ డాక్టర్, కే. రాజేందర్ సంస్థ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తూము నరసయ్య, స్త్రీ వైద్యురాలు లయన్ డాక్టర్, లక్ష్మి వాణి వేడుకలకు హాజరై జాతీయస్థా అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. అనంతరం సంస్థ బాధ్యులు మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా దాతల సహకారంతో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేస్తూ రావడం జరిగిందని తెలిపారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న వారందరికీ ఎలాంటి దరఖాస్తు ఫీజులు లేకుండా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని ప్రోత్సహిస్తూ అవార్డుల కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ముందు తమ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంతో పాటు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు లేకుండా అవార్డుల కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



# పేట్రేగుతున్న విడిసి ఆగడాలు

- **అన్నదమ్ముల ఆస్తి తగాదాలో వీడిసి జోక్యం.**
- **నాకు నా భర్తకు ప్రాణహాని**
- **జిల్లా కలెక్టర్, పోలీసులు న్యాయం చేయాలని విజ్ఞప్తి**
- **న్యాయం కోసం పాత్రికేయులను వేడుకొన్న బాధితురాలు అంబటి సాహితి**

**చట్టం ఆర్మూర్ :** ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ విడిసి సభ్యులు అన్నదమ్ముల పంచాయతీ పేరా బెదిరించి తన భర్తతో రెండు ప్లాట్లు, ఇల్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నందున పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి చెందిన అంబటి సాహితీ చెప్పారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో సోమవారం రోజు పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఐదు నెలల కిందట అంకాపూర్ లోని గ్రామ అభివృద్ధి కమిటీ విడిసి సభ్యులు తన అత్తమ్మ అంబటి లక్ష్మి, పంచాయతీ విషయంలో తన భర్త అంబటి శ్రీకాంత్, మరిది శ్రీధర్ లను పిలిపించారన్నారు. అత్తమ్మ పంచాయతీ అని పిలిచిన వీడిసి సభ్యులు ఇద్దరు అన్నదమ్ముల ఆస్తి పంపకం పంచాయతీ ఉందని చెప్పారు. అయితే 2021లోనే అన్నదమ్ములు ఆస్తి పంపకాలు చేసుకున్నారని చెప్పినా కూడా వీడీసీ కోశాధికారి మోహన్ రెడ్డి, వినిపించుకోకుండా తమను బెదిరించారన్నారు. తన మరిది శ్రీధర్, కు ఏడు ఏకరాల వ్యవసాయ భూమి ఉందని చెప్పిన పట్టించుకోలేదన్నారు. అన్నదమ్ముల మధ్య ఐదు ప్లాట్లు, ఒక్కొక్కరికి ఎకరం వ్యవసాయ భూమి అత్తమ్మ పేరా ఇల్లు ఉందన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తన భర్త శ్రీకాంత్ ను బెదిరించి బలవంతంగా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేయించారని చెప్పారు. విడిసి పంచాయతీలో మరిది శ్రీధర్ రాకున్నా ఆయన పక్షాన కోశాధికారి మోహన్ రెడ్డి, వకల్తా పుచ్చుకొని మాట్లాడుతున్నాడని వివరించారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని విడిసి కోశాధికారి మోహన్ రెడ్డి, వద్దకు వెళ్తే ఏం చేసుకుంటారో చేసుకోండి అని చెప్పి తనను మహిళ అని చూడకుండా బెదిరించాడని చెప్పారు. గ్రామ అభివృద్ధి తీర్పు, కట్టుబాట్లను ధిక్కరిస్తే రూ. 25 లక్షలు జరిమానా విధించడానికి తీర్మానం చేసినట్లు




ఆమె తెలిపారు. తమ పక్షాన ఒకరిని జమానత్ తీసుకున్నారని చెప్పారు. ప్రస్తుతం తాము న్యాయం చేయాలని కోరుతుండడంతో జమానత్ ఉన్న వ్యక్తికి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తన భర్త ప్రాణాలకు గ్రామ అభివృద్ధి కమిటీ విడిసి సభ్యుల నుండి, మరిది శ్రీధర్ ల నుంచి ప్రాణాపాయం ఉందన్నారు. తన మరిది రాడ్ తో, కత్తితో వచ్చి నా భర్త శ్రీధర్ ను నన్ను చంపడానికి వచ్చాడన్నారు. తమకు న్యాయం జరిగనట్లయితే కుటుంబ సభ్యులందరం కిరోసీన్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడతామని ఆమె హెచ్చరించారు. గత ఐదు నెలల నుంచి తమను ఇబ్బందులకు గురి చేస్తున్న గ్రామాభివృద్ధి కమిటీ విడిసి సభ్యులపై జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులు చర్యలు తీసుకొని తమను రక్షించాలని ఆమె కోరారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని పాత్రికేయులను వేడుకున్న బాధితురాలు. ఈ సమావేశంలో తాళ్ల సతీష్, గణేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం


**చట్టం రామాయంపేట :** మండలంలోని రాయలాపూర్ గ్రామంలో బాబా గౌడ్, ఇసాక్ అక్రమంగా నిల్వ ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఎక్కువ ధరకు మద్యాన్ని అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై వారి టీంతో వారి ఇంటిని సోద చేయగా వారి ఇళ్లలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం లభించడంతో పంచుల ముందర పంచనామా చేసి సీజ్ చేయడం జరిగింది. వారిపై కేసు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నగర ఆరెకటిక సంఘం అధ్యక్షునిగా జమాల్పూర్ రమేష్



**చట్టం నిజామాబాద్:** నిజామాబాద్ నగర ఆరే కటిక సంఘం ఎన్నికల్లో సోమవారం బాణం గుర్తు అభ్యర్థి జమలాపూర్ రమేష్ అత్యంత భారీ మెజారిటీతో గెలుపొందారు. దీంతో ఆయన అభిమానులు కుల బంధువులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గెలుపొంది సంఘ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఎప్పుడు ఎవరికి ఎలాంటి కష్టాలు ఉన్న తమ దగ్గరికి నేరుగా చెప్పవచ్చు అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఓడినవారు నిరాశకి లోనుకాకుండా సంఘ బలోపేతం కోసం సంఘ అభివృద్ధి కోసం కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## సిద్ధాపూర్ గ్రామనికి నిధులు మంజూరు చేయించిన వినయ్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండలం సిద్ధాపూర్ గ్రామ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి దేవాదాయ శాఖ నుండి నిధులు కావాలని అడగగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు, ని సంప్రదించగా దేవాదాయ శాఖా మంత్రి వర్యులు కొండా సురేఖ, తో మాట్లాడి 5000000 యాభై లక్షల నిధులను మంజూరి చేసిన జిఓ లేఖ నీ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సభ్యులు మాట్లాడుతూ నిధులను మంజూరు చేపించినందుకు మంత్రి సురేఖకి,జూపల్లికి, వినయ్ రెడ్డి, కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య జయంతి మహోత్సవాలు




**చట్టం, ఎల్బీనగర్:** జగద్గురు ఆది శంకరాచార్య జయంతి ఉత్సవములు అంగరంగ వైభవంగా, సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయని ఆది శంకర భక్త సమాజం, తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పాశర్ల పాటి శ్రీనివాస బంగారయ్య శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం బ్రహ్మశ్రీ సిద్దార్థ శర్మ శిశ్య సమూహంతో వేద పండితులు జరిపిన గణపతి పూజ, పుణ్యహావచనం యాగశాల ప్రవేశం జరిగింది, అనంతరం బ్రహ్మశ్రీ నోరి నారాయణ మూర్తి రామాయణ వైభవ ప్రవచనం అత్యంత భక్తి శ్రద్ధలతో సాగింది, భక్తుల కోలాటాలు, భజనలు మధ్య జగద్గురు శంకరాచార్యులు విగ్రహాన్ని, సమాజం సీనియర్ సభ్యులు గంటి నాగేష్ శర్మ తీసుకుని రాగ వేద మంత్రాల మధ్య తీసుకుని రాగ, బంగారయ్య శర్మ షోడశ ఉపచార పూజలు జరిపించారు. సాయంత్రం కొందూరి పద్మావతి, డాక్టర్ అనంత లక్ష్మి, మూర్తి ఇందిర, రమాదేవి ' గీత మూర్తి ', అధ్వర్యంలో శంకర స్త్రోత్రా పారాయణం సామూహికంగా జరిపించారు. మొదటి రోజున ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మైలవరపు శ్రీనివాస రావు ప్రవచించిన నేటి తరానికి అవసరం నాటి శంకరులే అన్న ఆశం అందరికీ స్ఫూర్తి దాయకంగా నిలిచింది.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

**చట్టం, నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో సోమవారం హెడ్ కానిస్టేబుల్ పండరి, పోలీస్ సిబ్బందితో కలిసి ప్రజలకు సైబర్ క్రైమ్ నేరగాళ్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ అపరిచితుల ఫోన్ కాల్స్, మెసేజెస్లతో ఓటిపి అడిగినట్లయితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటిపి చెప్పకూడదని అన్నారు. ఒకవేళ ఓటిపి చెప్పినట్లయితే మీ సెల్ ఫోన్ హ్యాంగ్ చేసి, మీ వివరాలన్నీ తెలియకుండానే సేకరించి, మీ అకౌంట్లో ఉన్న డబ్బులు కాల్ చేస్తే అవకాశం ఉంటుందని అన్నారు. మీకు ల్యాటరీ తగిలిందని, మీరు రిజిస్ట్రేషన్ చార్జెస్ కొరకు పదివేల రూపాయలు పంపించినట్లయితే మీకు లాటరీ తగిలిన డబ్బులను మీ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు చెప్పినట్లయితే అసలు నమ్మకూడదని అన్నారు. వెంటనే పోలీస్ స్టేషన్లోని పోలీసులకు సంప్రదించాలని తెలిపారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పట్టపగలే నాలుగు ఇళ్లలో చోరీ.. నిద్రావస్థలో నార్సింగి పోలీసులు



**చట్టం, మణికొండ:** హైదరాబాద్ నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. గత కొద్దిరోజులుగా నార్సింగి పరిధిలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. తాజాగా సోమవారం నాడు బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో హైదర్ షాకోట్ విలేజ్, శాంతినగర్ లో దొంగలు రెచ్చిపోయారు. ఒకేసారి నాలుగు ఇళ్లల్లో చోరీలు చేసి విలువైన ఆభరణాలు సామాగ్రిని ఎత్తుకెళ్లిపోయారు. దీంతో నార్సింగి పరిధిలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సోమవారం నాడు హైదర్షాకోట్, శాంతినగర్లో ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలను దొంగలు అపహరించుకెళ్లారు. ఆ కాలనీలో నివాసం ఉండే రాజేశ్ ఇటీవల తన కుటుంబసభ్యులతో కలిసి బంధువుల ఇంట్లో పెళ్లికి వెళ్లాడు. అతను ఇవాళ తిరిగొచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో కంగారుపడిన రాజేశ్ నార్సింగి పోలీసులను ఆశ్రయించాడు. తన ఇంట్లోని 9.5 తులాల నెక్లెస్, మంగళసూత్రాలు కాజేశారని ఫిర్యాదు చేశారు. కాగా, అప్పటికే దొంగలు చుట్టుపక్కల ఉన్న మరో మూడు ఇండ్లలోనూ చోరీ చేశారు. రాజేశ్ పక్కింట్లో ఉన్న కోమలి ఇంటి తాళాలను పగులగొట్టి బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు. ఇక అదే కాలనీలో ఉండే పట్నం రమేష్ ఇంట్లోని తులం బంగారు ఆభరణాలు చోరి చేయగా, పక్కింట్లో ఉన్న చంద్రారెడ్డి ఇంట్లోని రెండు తులాల బంగారు ఉంగరాలు, రెండు చెవి దిద్దులు, ఓ వెండి గొలుసు చోరీ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నార్సింగి పరిధిలో ఇలా వరుస దొంగతనాలు జరగడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దొంగలు బీభత్సం సృష్టిస్తుంటే కనీసం పెట్రోలింగ్ను కూడా సక్రమంగా చేయడం లేదని ఆరోపిస్తున్నారు. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాలగూడ, కోకాపేట, నార్సింగి తదితర ప్రాంతాలలో వరస దొంగతనాలు జరిగినట్లు ఇప్పటికే ఫిర్యాదులు ఉన్నాయి. అయినప్పటికీ నిఘా వ్యవస్థను పటిష్టం చేయకపోవడం వల్లే ఇలా వరుస దొంగతనాలు జరుగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక ఏర్పాటు చేసి దొంగలను పట్టుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే మరిన్ని ఇళ్లను దోచుకునే అవకాశం లేకపోలేదని అంటున్నారు.

## అమెరికా చెస్ పోటీల్లో విజేతగా నిలిచిన హైదరాబాదీ!



**చట్టం, రామంతాపూర్:** అమెరికాలో నిర్వహించిన చెస్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ యువకుడు సత్తా చాటాడు. అమెరికాలోని చికాగో ఆంధ్రా అసోసియేషన్ (సీఏఏ) 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చెస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో హైదరాబాద్‌లోని మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన మనోజ్ చంద్ర కొంపల్లి పాల్గొన్నాడు. ఈ చెస్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచాడు. కాగా, ఈ చెస్ టోర్నమెంట్‌లో మనోజ్ చంద్ర విజేతగా గెలవడం వరుసగా ఇది రెండోసారి కావడం గమనార్హం. ఈ సందర్భంగా మనోజ్ చంద్రను చికాగా ఆంధ్రా అసోసియేషన్ ప్రతినిధులు, డైరెక్టర్ స్పోర్ట్స్ నరసింహారావు అభినందించారు. అతనికి చెస్ టోర్నమెంట్ ట్రోఫీని అందజేశారు. ఇక సీఏఏ వేడుకల సందర్భంగా చికాగోలోని నేపర్‌విల్లేలో నిర్వహించిన ఈ చెస్ టోర్నమెంట్‌కు పెద్ద సంఖ్యలో తెలుగువాళ్లు హాజరయ్యారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్.. 13లక్షల విలువైన బంగారు ఆభరణాల బ్యాగ్ ప్రయాణికుడికి అందజేత



**చట్టం:** టీజీఎస్‌ఆర్టీసీ కండక్టర్ వెంకటేశ్వర్లు నిజాయితీని చాటుకున్నారు. బస్సులో పోగొట్టుకున్న రూ.13 లక్షల విలువగల బంగారు, వెండి ఆభరణాలు, నగదుతో కూడిన బ్యాగును ప్రయాణికుడికి అందజేశాడు. ఈ సందర్భంగా ఉదారత చాటుకున్న అచ్చంపేట డిపోనకు చెందిన వెంకటేశ్వర్లును టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్‌లో సోమవారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ఆయనను సన్మానించి.. ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అచ్చంపేటహైదరాబాద్ రూట్ టీజీఎస్‌ఆర్టీసీ బస్సులో ఈ నెల 26న కండక్టర్ వెంకటేశ్వర్లు విధులు నిర్వహించారు. ఎంజీబీఎస్‌కు చేరుకోగానే బస్సులో ఎవరో ప్రయాణికుడు బ్యాగ్‌ను మరచిపోయినట్లు కండక్టర్ గుర్తించారు. బ్యాగును తెరిచి చూడగా అందులో బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు, పలు సర్టిఫికెట్లు ఉన్నాయి. వెంటనే ఈ విషయాన్ని అచ్చంపేట డీఎం మురళీ దుర్గా ప్రసాద్‌కు ఫోన్‌లో కండక్టర్ సమాచారం అందించారు. బ్యాగ్‌ను ఎంజీబీఎస్‌లోని స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో అప్పగించాలని డీఎం సూచించారు. ఇంతలోనే అనిల్ కుమార్ అనే ప్రయాణికుడు డీఎంకి ఫోన్ చేసి బస్సులో బ్యాగును మరచిపోయినట్లు చెప్పారు. కందుకూరులో బస్సు ఎక్కి సీబీఎస్‌లో దిగి కాచిగూడకు వెళ్లిపోయానని పేర్కొన్నారు. దీంతో ఎంజీబీఎస్‌లోని స్టేషన్ మేనేజర్ కార్యాలయానికి వెళ్లాలని డీఎం సూచించారు. టీజీఎస్‌ఆర్టీసీ అధికారులు వివరాలను పరిశీలించి.. బ్యాగును ప్రయాణికుడు అనిల్ కుమార్ కు అందజేశారు. ఆ బ్యాగులో 14 తులాల బంగారు, 10 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ.14,800 నగదు, అనిల్ కుమార్ స్టడీ సర్టిఫికెట్లు, అతని కుమారుడి బర్త్ సర్టిఫికెట్లు ఉన్నాయి. కాగా, విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరించి రూ.13 లక్షల విలువైన ఆభరణాలతో కూడిన బ్యాగును ప్రయాణికుడికి అందజేసిన కండక్టర్ వెంకటేశ్వర్లును సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అభినందించారు. సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే 'ఎక్స్ట్రా మైల్' దిశగా సమాజంలో ఆర్టీసీ సిబ్బంది ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని కొనియాడారు.

## అక్రమ తవ్వకాలను అడ్డుకునేవారేరీ?

**చట్టం, పాలకవీడు:** మండలంలో భూబకాసురులు రెచ్చిపోతు న్నారు. కొందరు అధికారులు, ప్రజాప్రతి నిధుల అండదండ లతో మట్టిని ఇటుక బట్టీలకు అక్రమంగా తరలిస్తున్నారు. పాలకవీడు మండలంలోని చెర్వుతండా లోని ప్రభుత్వ భూమి సర్వే నెం.139 నుంచి మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. మండలంలో జానపహాడ్ చెర్వులో గ్రామానికి చెందిన ఒక రైతు గత ఎండాకాలంలో సుమారు రెండు వేల ట్రిప్పుల నల్లమట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా డంప్ చేశారు. ఈ మట్టిని దిర్శించర్ల గ్రామపంచాయతీ పరిధిలో ఇటుక బట్టీలకు లారీల ద్వారా రేయిబ వళ్లూ తరలిస్తున్నారు. ఒక్కో టిప్పరు మట్టి లోడు సుమారు రూ.10 వేలకు విక్రయిస్తున్నారు. మట్టిని తరలిస్తూ అక్కమార్కులు సొమ్ము చేసుకుంటున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మట్టి అక్రమ రవాణాను ఆరికట్టాలని కోరుతున్నారు.

**క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

ప్రభుత్వ భూములు, చెర్వుల నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. పొలాల్లో డంప్ చేసిన మట్టిని అక్రమంగా తరలించే వాహనాలను సీజ్ చేయడంతో పాటు యజమానుపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

## ఆర్మూర్ లో చిరుత పులి సంచారం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నవనాధ సిద్దుల గుట్టపై సోమవారం రోజు సాయంత్రం పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని కిందికి దిగి వస్తున్న సందర్భంలో చిరుత పులి కనబడడంతో భక్తులు ఒకసారిగా భయాందోళనకు గురయ్యారు. వెంటనే ఆలయ కమిటీ సభ్యులకు ఆర్మూర్ ప్రాంత ప్రజలకు తెలియడంతో గుట్టపైకి ఎవరిని వెళ్లకుండా చూశారు. సంబంధిత ఫారెస్ట్ అధికారులు తొందరగా చిరుత పులిని పట్టుకొని అడవిలోకి పంపిన పట్టణ ప్రజలకు భయం తొలగిస్తారని కోరుతున్నారు.

## బంగారు భవిష్యత్తు యువత నాశనం చేసుకోవద్దు : ఎస్పీ కిరణ్ ఖరే




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** యువత సన్మార్గంలో నడవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాలు గడ్చిరోలి, బీజాపూర్ మరియు ములుగు, భూపాలపల్లి జిల్లాల పరిధిలోని క్రీడాకారులకు ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను పలిమేల మండల కేంద్రంలో సోమవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. క్రీడాకారుతో కలిసి ఎస్పీ వాలీబాల్ ఆడారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం లభిస్తాయన్నారు. సరిహద్దు ప్రజలు, యువతతో మమేకమవ్వడమే ప్రజా భరోసా టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. పలిమేల మండలంలో త్వరలోనే మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. యువత మావోయిస్ట్ ల మాయ మాటలు నమ్మవద్దని, సంఘవిద్రోహులకు దూరంగా ఉండాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బెట్టింగ్లకు దూరంగా ఉండాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్గొంటే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. ఈ టోర్నీలో మహారాష్ట్ర గచ్చిరోలి, చత్తిస్గడ్ బీజాపూర్, ములుగు, భూపాలపల్లికి చెందిన మొత్తం 105 టీంలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహదేవ్పూర్, కాటారం సిఐ లు, రామచందర్ రావు, నాగార్జున రావు, పలిమేల ఎస్సై రమేష్, ఎస్సైలు పవన్, తమాషా రెడ్డి, మహేందర్, నరేష్, శ్రీనివాస్, వాలీబాల్ క్రీడాకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం




**చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రం రైతు వేదికలో సోమవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం, రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి (ఆర్. ఓ. ఆర్) చట్టంతో రైతులకు భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములపై ప్రజలకు పూర్తి యజమాన్య హక్కులు కల్పించేందుకే ప్రభుత్వము 14 ఏప్రిల్ 2025 తేదీన భూభారతి చట్టం అమలులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. భూ సమస్యలు కలిగి ఉన్న ప్రజలు తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ ద్వారా పరిష్కరించుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తాసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీ ఓ రఫిక్ అహ్మద్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం నాగభూషణం రెడ్డి, సాయిబాబా గౌడ్, సాయి రెడ్డి, ఎంఎల్ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మ శ్రీనివాస్, ధనుంజయ్, సురేందర్ గౌడ్, రెంజల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సగ్గువెంకటి, తాడ్ బిలోలి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యోగేష్ పటేల్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిరా రెడ్డి, సిహెచ్ రాములు, ఆసాని అనిల్, రవి, గైని సాయిలు, వినోద్ కుమార్, ఏత్తరి సాయిలు, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్, మండల మహిళా సమైక్య ప్రతినిధులు, ఏపీఎం చిన్నయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి స్పందించే వరకు సమ్మె ఆగదు




**చట్టం, బాసర :** ఆర్జీయూకేటీ బాసరలో ఒప్పంద అధ్యాపకుల నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరుకుంది. విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ప్రధాన డిమాండ్తో గత కొన్ని రోజులుగా నిరవధిక సమ్మెను చేపడుతున్న విషయం విధితమే. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ 'సీఎం రెస్పాండ్' అనే అక్షరాలతో తమ నిరసనను తెలియజేశామన్నారు. విశ్వవిద్యాలయ స్థాపన నుండి 17 సంవత్సరాలుగా విశ్వవిద్యాలయంలో చాలీచాలని జీతాలతో సేవలు అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రధమ విధిగా భావించి విశ్వవిద్యాలయంలో పనిచేశామని తెలిపారు. గత ప్రభుత్వం విద్యా శాఖలో కొంతమందిని రెగ్యులరైజ్ చేసి యూనివర్సిటీలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను విస్మరించిందని దానిని దానిని ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందనే నమ్మకం ఉందని తెలిపారు. మా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ వసంత బాబు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రమాదేవి, డాక్టర్ మధుసూదన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన శిలాఫలకాలను వెంటనే తొలగించాలి



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** తప్పుడు ద్రవపత్రాలతో ఎమ్మెల్యేగా ఎన్నికైన వేములవాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు ఏర్పాటు చేసిన శిలాఫలకాలను వెంటనే తొలగించాలంటూ యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ మేరకు సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు వినతి సమర్పించిన న్యాత నవీన్ మాట్లాడుతూ, రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా, ఎన్నికల కోడ్‌ను ధిక్కరిస్తూ లక్షలాది ప్రజలను మోసం చేసిన రమేష్ బాబు ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ప్రజాధనం పై అప్పనంగా వ్యక్తిగత ప్రచారం వాడుకోవడం దుర్మార్గమని అని అయన పేర్కొన్నారు. తప్పుడు పత్రాల ఆధారంగా పదవి చేపట్టి ఎన్నో సంక్షేమ కార్యక్రమాల పేరుతో తన పేరు గల శిలాఫలకాలు ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. అటువంటి శిలాఫలకాలను వెంటనే తొలగించి, కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చెన్నమనేని రమేష్ బాబును దోషిగా నిర్ధారించి డిసెంబర్ 9 2024 నాడు భారత పౌరసత్వం రద్దు మరియు జర్మనీ పౌరసత్వం మరియు ఆయా క్రిమినల్ కేసుల నిందితుడిగా ఉన్న రమేష్ బాబు ప్రస్తుత శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు 25 లక్షల జరిమాలను పరిహారంగా అందజేస్తూ మిగతా ఐదు లక్షల రూపాయలను హైకోర్టు ఆఫ్ తెలంగాణ లీగల్ సర్వీసెస్ కు అప్పుజెప్పాలని తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. వెంటనే ఆయన చేసినటువంటి పరిపాలన కాలంలో ఉన్నటువంటి శిలాఫలకాలను తొలగించి రాజ్యాంగ విలువలను కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కావడం వెంకటేష్, కొనరావు పేట మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్, టౌన్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, గోపి గౌడ్, అక్కి సునీల్, ఇర్ఫాన్ షేక్, దయ్యాల జాన్, దినేష్ గౌడ్, అరుణ్, వినయ్, జాన్, తదితరులు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశం

- పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం /పరకాల :** ప్రతిష్టమైన నాయకత్వం ఉంటేనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లగలుగుతామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని డిసిసి భవన్ నందు హనుమకొండ & వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్థాగత,నిర్మాణ సన్నాహక సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు జమ్ము కశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ నాయకులు, కార్యకర్తలు 2 నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకుల నుంచి అబ్జర్వర్లు జిల్లా పార్టీ అధ్యక్షులు పలు సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ పార్టీకైనా పునాది గ్రామస్థాయి నాయకులు అని సంస్థాగత నిర్మాణంలో సామాజిక న్యాయం పాటిస్తామన్నారు. కులగనన జనాభా ప్రతిపాదికన అన్ని వర్గాలకు స్థానిక సంస్థాగత ఎన్నికల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు. త్వరలోనే మండల స్థాయి కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని,అందరి నాయకత్వంతోనే మంచి ఏక అభిప్రాయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు.టిపిసిసి నుండి గ్రామస్థాయి వరకు పటిష్టమైన పార్టీ నిర్మాణం చేయడంలో భాగంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ , రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో సూచనలతో పటిష్టమైన పార్టీ నిర్మాణం ఏర్పాటు చేస్తామన్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ రోజు నుండి నుంచి 30వ తేదీ వరకు జిల్లాస్థాయి సమావేశాలు నిర్వహణ, మే 4 నుంచి 19 వరకు బ్లాక్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశాల నిర్వహణ,మే 13 నుంచి 20 వరకు మండల స్థాయి సమావేశాలు ఉంటాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలని. ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని, అలాగే పలు విషయాలపై చర్చించారు.

## హత్యాయత్నం కేసులో ఐదుగురు అరెస్ట్..



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** ప్రియుడిపై మోజుతో కట్టుకున్నోడినే కడతేర్చేందుకు యత్నించిన ఓ ఇల్లాలి ప్రయత్నం బెడిసికొట్టి చివరకు కటకటాలపాలైంది. ఈ ఘటన కామారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. సోమవారం ఎస్పీ రాజేశ్‌చంద్ర సోమవారం ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మాచారెడ్డి మండలం ఘన్‌పూర్‌కు చెందిన సాడెం కుమార్ మెదక్ మున్సిపాలిటీలో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. అలాగే అల్వాల్‌కు చెందిన కాంపల్లి మహేష్.. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగలపల్లిలోని లలితమ్మ ఆలయంలో పూజారిగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో కుమార్ భార్య రేణుకకు పూజారి మహేశ్‌తో ఏర్పడిన పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది.దీంతో కుమార్‌ను అడ్డు తొలగించుకుంటే, అతని ఉద్యోగంతో పాటు ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చని రేణుక ప్లాన్ వేసింది. అనుకున్నదే తడవుగా ప్రియుడితో కలిసి భర్త హత్య కోసం అల్వాల్‌కు చెందిన మహ్మద్ అశ్ఫాక్‌తో రూ.15 లక్షలకు సుపారీ కుదుర్చుకుంది. రూ.2 లక్షలు అడ్వాన్సు కూడా చెల్లించింది. ఈనెల 21న ఉదయం భర్త ఇంటి నుంచి బయలుదేరగానే రేణుక ప్రియుడు మహేష్‌కు సమాచారమిచ్చింది. దీంతో అతను సుపారీ గ్యాంగ్‌కు తెలపడంతో అశ్ఫాక్ తన అనుచరులతో కలిసి ఫరీద్పేట శివారులోని సోలార్ ప్లాంట్ వద్ద కుమార్‌ను వెంబడించి రాడ్లు, గొడ్డలితో విచక్షణారహితంగా దాడి చేశారు. అదే సమయంలో ఓ కారు రావడాన్ని గమనించి దుండగులు పారిపోగా, కారులోని వ్యక్తులు పోలీసులకు సమాచారమిచ్చారు.దీంతో వారు చేరుకుని కుమార్‌ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ మేరకు హత్యాయత్నం కేసులో మహేష్, రేణుకతో పాటు సుపారీ గ్యాంగ్ మహ్మద్ అశ్ఫాక్, మహ్మద్ ముబీన్, మహ్మద్ యాకుబ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్పీ తెలిపారు. వారి వద్ద నుంచి కారు, ఆటో, గొడ్డలి, రెండు బైక్‌లు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు చెప్పారు. కేసును చేధించడంలో చాకచక్యంగా పనిచేసిన రూరల్ సీఐ రామన్ ఎస్సై అనిల్, క్రైం సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## ఉగ్రవాద దాడికి నిరసనగా బాసరలో ఆటో ర్యాలీ



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో బాసర ఆటో యూనియన్ సభ్యులు అందరూ సామూహికంగా కలిసి సోమవారం ఇటీవల జరిగిన జమ్మూ కాశ్మీర్ పహల్గాం పర్యటకులపై కొందరు టెర్రరిస్టులు కాల్పులు జరపడంతో కుటుంబ సభ్యులతో పాటు జంటలు అక్కడక్కడే సంఘటన స్థలంలో మృతి చెందిన విషయం దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఈ సంఘటన శోకసముద్రంలో ముంచింది ఈ నేపథ్యంలో బాసరలో దానికి నిరసన తెలుపుతూ బాసర ఆటో సంఘం సభ్యులందరూ నిరసనగా ఆటో ర్యాలీ రైల్వే స్టేషన్ నుండి శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ క్షేత్రం బాసర గ్రామం పురవీధుల్లో శాంతియుతంగా చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు హిందూ ముస్లిం అని తేడా లేకుండా అందరూ కలిసి ప్రశాంతంగా చేపట్టారు.

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం

**చట్టం /హనుమకొండ:** రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి సోమవారం చేరుకోగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా చేరుకోగా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. హెలిపాడ్ నుంచి రోడ్డు మార్గాన ఎల్కతుర్తి ఎస్ఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరయ్యారు.



# కెసిఆర్ కు ప్రజాస్వామ్యం గుర్తుందా..!?

- ధర్నా చౌక్ ను ఎత్తివేసిన ఘనత ఎవరిది..!
- ఆనాడు కాంగ్రెస్ సోషల్ మీడియా నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా..!?






**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎక్కడ ఉంది అని వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి 27 రజతోత్సవ సభ వేదికగా కేసీఆర్ మాట్లాడిన మాటలు నిజమేనా..? తెలంగాణలో సోషల్ మీడియాలో టిఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున అద్భుతంగా పోరాడుతూ పనిచేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం సోషల్ మీడియాని నాయకులను కట్టడి చేస్తూ, అరెస్టు చేయడం కేసులు పెట్టడం ప్రజాస్వామ్యం ఎక్కడ ఉంది. అనడం ఆశ్చర్యకరమే..! కదా! ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా పది ఏళ్లలో కనీసం రోడ్ పై ధర్నా చేసే స్వేచ్ఛ లేకుండా చేసింది కేసీఆరే కదా..! హైదరాబాదులో ధర్నా చౌక్ ను ఎత్తివేసింది కూడా కెసిఆరే కదా..? సోషల్ మీడియాలో కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు చేస్తే పోలీసులతో అరెస్టు చేసి కేసులు పెట్టి అనేక చిత్ర హింసలు పెట్టింది కూడా ఆనాటి కెసిఆర్ పోలీసులే కదా..? పోలీసులు డైరీలో రాసుకోండి అంటూ వాక్యనించడం అధికారం మాకే వస్తుందని చెప్పడం ఆయన భ్రామే కదా..! 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ఒకటిన్నర సంవత్సరంలో కెసిఆర్ ఎన్ని పథకాలు అమలు చేశాడో ఒక్కసారైనా వేదికలపై చెప్పాడా...? ఎంత నీచమైన పదాలు వాడుతున్నాడో ఆ భాష వ్యాస అనేది కూడా తెలంగాణ ప్రజలను ఎంత అవమానపరిచే విధంగా ఉందో ఒకసారి తెలుసుకోవాలి. ఇదేనా పులి బయటకు వస్తుందంటే తిట్టడం దుమ్మెత్తి పోయడము... పదవులు పోయిన ప్రభుత్వం పోయిన మీరు మారలేరా..? అవసరమైతే డైరీ లో రాసుకోండి అని పోలీసులు కూడా జాగ్రత్తగా ఉండాలని బెదిరింపులకు గురి చేయడం కాదా..! ఏ ప్రభుత్వం అధికారం వచ్చిన పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని చెప్పుకోవాలి. ఆనాడు పోలీసులను కూడా పార్టీ కార్యకర్తలుగా వినియోగించుకుంది కేసీఆరే..! అధికారం ఎవరికి శాశ్వతం కాదని అతి అత్యుత్సాహం ప్రదర్శించొద్దని, రేపటి నుంచి బయలుదేరి ఒక్కొక్కరి సంగతి చూస్తా అని వాక్యాలు చేయడం సరైనదేనా...! అధికార అహంకారం కోసమే ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగం చేయడం రాష్ట్ర ప్రజలను అవమానించినట్లే గతంలో నువ్వు ఇచ్చిన హామీలు ఎక్కడ ఆమలు చేశావో దళిత ముఖ్యమంత్రి ఎక్కడ చేశావో... అది ప్రజలకు తెలుసు తెలంగాణ ఉద్యమకారులకు పదవులు ఇవ్వకుండా పార్టీలు మార్చిన నాయకులకే పదవులు ఇచ్చి మంత్రి పదవులు ఇచ్చి సత్కరించిన ఘనత కేసిఆర్ ది కాదా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం చిమ్మడం కొత్తేమి కాదేమో..!? కెసిఆర్ కి అధికారం వస్తుందని ఎలా కలగంటున్నారు. రాష్ట్రంలో దేశంలో జాతీయ పార్టీలు అనేకంగా ఉన్నాయి. రేపు బిజెపి కూడా అధికారం వస్తుందేమో చెప్పలేము కదా..? దేశంలో సమీకరణలు మారుతున్న వేళ కెసిఆర్ కి అధికారం ఇస్తారని ఎలా అనుకుంటున్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి జనాన్ని సమీకరించి, ఇదిగో 16 లక్షల జనాభా కెసిఆర్ సభకు వచ్చారని గొప్పలు చెప్పడం గొప్పనే ఉంది, కానీ మందు విందు కోసం వచ్చిన జనం ఎంతమంది..? కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి భూములు అమ్ముకుంటుందని కేసీఆర్ మాట ఎంత వింతగా ఉందో.. ప్రజలకు తెలిసిందే. చెరువులు ,కుంటలు, ఆర్టీసీ భూములను వేలం వేసే వరకు కూడా వెళ్ళింది. చివరకు అధికారం కోల్పోవడమే ఆర్టీసీకి న్యాయం జరిగిందేమో..? కానీ హైదరాబాదులో కోకోపేట భూములు ఆనాడు అమ్ముకుంది కేసీఆర్ కాదా..? దేశంలోనే చరిత్ర సృష్టించిందని, 100 కోట్ల పైగా ధర పలికిందని చెప్పింది ఎవరు కేసీఆర్ ప్రభుత్వం కాదా..? హైడ్రా అనే దరిద్రాన్ని తెచ్చారని చెప్పుకుంటూ వచ్చారు. హైదరాబాద్ చుట్టు ఉన్న చెరువులను, శిఖము భూమిని కబ్జా చేసుకొని, కార్పొరేట్ శక్తులకు, రాజకీయ నాయకులకు, కాలేజీలు, ఫామ్ హౌస్, రియల్ ఎస్టేట్ దందలు, అనచురులకు, ఇచ్చింది కేసీఆర్ కాదా..? కాక వికాసమైన మాటలు.. గాలిలో మెడలు కట్టే విధంగా ప్రసంగాలు చేయడం, ప్రజలను ఆకర్షించడానికి జిమ్మిక్కులు చేయడం తప్ప, తెలంగాణకు వొర్గిందేంటి..? దేశంలోనే మిగులు బడ్జెట్ గల తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం కాదా..? పది ఏండ్ల టిఆర్ఎస్ పాలనలో లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజల పైన పన్నుల భారం మోపింది కల్వకుంట్ల కేసీఆరే. అనేక రకాలుగా పన్నులు విధిస్తూ, చివరకు రోడ్డుపై వెళ్లే మోటార్ సైకిల్, ప్రజల పైన కూడా పోలీసులతో పనులు వేస్తూ దోపిడికి గురిచేసిన సందర్భం. పన్నులు వెయ్యకుంటే నీ ప్రభుత్వం నడిచేదా..? కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఏడాదిన్నర కూడా అయింది. అయినా 60% పథకాల అమలు చేసింది. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రజలపై పన్నుల భారం వేసిందా..? 10 సంవత్సరాలలో నిరుద్యోగులకు, ఉద్యోగాలు ఇవ్వని కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల సమయాన నిరుద్యోగుల కోసం ఉద్యోగుల నోటిఫికేషన్లు జారీ చేసింది. నిరుద్యోగులలో ఆశలు చూపి మోసం చేసింది కూడా చివరకు అధికారం కోల్పోయిన చరిత్ర కేసీఆర్ కి దక్కింది. తెలంగాణలో ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయల దోచుకుంది కూడా కేసీఆరే, మళ్లీ పాత పాటే పాడుతూ ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం కక్కుతూ, అధికారం మనకే వస్తుందంటూ, ఉద్యోగస్తులను, పోలీసులను కూడా భయాందోళన గురూ చేసే విధంగా, మేము అధికారంలోకి వస్తే ఎలా ఉంటుందోనని మీరు డైరీలో రాసుకోండి. ఇలాంటి నీచమైన వాక్యాలు చేయడం ఒక మాజీ ముఖ్యమంత్రిగా నీకు తగదు. పార్టీని రజతోత్సవానికి జరుపుకోవచ్చు, పార్టీ ని బలోపేతం చేసుకోవచ్చు, అధికారంలో ఉన్న ముఖ్యమంత్రిని, మంత్రులను, శాసనసభ్యులను నిందించడం, ప్రజలలో ఆత్మవిశ్వాసం నింపినట్లు కాదు, పాత సీసాలో కొత్త సారా అంటూ పలువురు కూడా కేసీఆర్ మాటలను తీవ్రంగానే వ్యతిరేకిస్తున్నారు. అధికారం కోల్పోయిన తనలో ఉన్న అహంకారం తగ్గలేదని భావన కలిగిస్తూ, నీ మాటలు వింటే ఆశ్చర్యానికి గురిచేస్తుంది. తెలంగాణ ప్రజలు ఎలా స్వీకరిస్తారో కానీ ఐదు సంవత్సరాల తర్వాత కేసీఆర్ అధికారం రావడం ఖాయమేనా..? ఇలాంటి తప్పుడు కూతలు కూస్తే మళ్లీ కొత్తవారికి అవకాశం ఇస్తారేమో కానీ కెసిఆర్ కి అవకాశం ఇస్తారా..? అని పలువురు మేధావులు, రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. వెంకగారి

**భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**

## నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న హాస్పిటల్స్

- చర్యలు తీసుకోవాలని డిమాండ్
- న్యూ ఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు వేముల అశోక్



**చట్టం రామగుండం :** న్యూ ఇండియా పార్టీ కార్యాలయంలో అశోక్ వేముల జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.... మొన్న మమత హాస్పిటల్ లో జరిగిన ఉదంతం పై డి ఎం హెచ్ ఓ గోదావరిఖని పట్టణంలో సందర్శించి పర్యవేక్షణ చేస్తూ రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్ కానివి నిబంధనకు విరుద్ధంగా ఉన్న హాస్పిటల్స్, ల్యాబ్స్, స్కానింగ్ సెంటర్స్, మీద మెరుపు దాడులు చేస్తు అక్రమంగా ఏ విధమైన పర్మిషన్స్ లేకుండా నిబంధనలను నియమాలను పాటించకుండా నిర్వహిస్తున్న యాజమాన్యాల మీద ఉక్కు పాదం మోపుతున్నందుకు చాలా సంతోషము. అయితే వైద్యాధికారి తనిఖీ కోసం వచ్చిన సమయంలో హాస్పిటల్ యాజమాన్యం ఐఎంఏ సభ్యులు, రాజకీయ నాయకులు ప్రవర్తించిన తీరు దుర్మార్గం మీ ప్రవర్తన పట్ల సమాజానికి ప్రజలకు ఏమి సమాధానం చెప్పదలుచుకున్నారు. ఇలాంటి అక్రమ అనుమతులు లేని హాస్పిటల్స్ పెట్టి స్కానింగ్ మిషన్లు పెట్టి బృణహత్యల్ని ప్రోత్సహించదలచుకున్నారా? అసలే సమాజంలో మూఢనమ్మకాలతో వారసత్వానికి వారసుడు మగవాడే అనే ఆలోచనతో, స్త్రీనే సమాజంలో లేకుండా అబార్షన్ చేయించుకునే సంస్కృతి పెరుగుతున్న సమయంలో,వాటికి ఇలా స్కానింగ్ చేస్తూ లింగ నిర్ధారణ చేస్తూ ప్రోత్సహిస్తున్న అక్రమ మార్గాలలో డబ్బు సంపాదిస్తున్న కొంతమంది హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లపై ఒక వైద్యాధికారిని చర్యలు తీసుకోవడానికి వస్తే,వాటికి సహకరించకుండా పోయి హాస్పిటల్ యాజమాన్యానికి వత్తాసు పలికి, నాన రభస చేయడం దుర్మార్గం దుచర్య ఇది వారి విజ్ఞతకే వదిలేద్దాం. ఇవాళ మగ పిల్లవాడికి పెళ్లి కావాలంటే ఆడపిల్ల దొరికే పరిస్థితి లేదు ఇవాళ దేశంలో ఆడవారి సంఖ్య నానాటికి తగ్గిపోతుంది. రేపు సృష్టి కార్యం ఎలా జరగాలి ఆలోచన లేక పోవడం దురదృష్టకరం. అందరూ మగవాళ్ళు అయితే ఈ దేశంలో ఆడవారి బ్రతుకు ఏమి కానున్నది అనేది ఒకసారి ఆలోచన చేయాలన్నారు. పెద్దపల్లి జిల్లాలో గోదావరిఖని పట్టణంలో చాలా హాస్పిటల్ కి ఏ విధమైన డి ఎం హెచ్ ఓ నియమ నిబంధనలకు లోబడి అనుమతులు లేవు. తెలంగాణ ఆలోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఇష్టబ్లిషమెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్, 2002 ప్రకారం హాస్పిటల్లో ఓటీ థియేటర్, ఓపి ఛాంబర్స్ , మరుగుదొడ్లు, బాత్రూంలు, వాటర్ సౌకర్యం, వార్డులు, ఐసీయూ, పార్కింగ్ స్థలం, ఫైర్ సేఫ్టీ, వెంటిలేషన్, ముఖ్యంగా లిఫ్ట్ లేకుండా ర్యాంపు లేకుండా మెట్ల పై నుండి పేషెంట్ ని ఒక ఫ్లోర్ నుండి ఒక ఫ్లోర్ కి షిఫ్ట్ చేయడానికి అనువుగా లేని అతి డేంజరస్ హాస్పిటల్స్ డి ఎం హెచ్ ఓ నియమ నిబంధనలకు హాస్పిటల్ పనికొచ్చే వాతావరణం ఆవరణలో లేనివి ఎన్నో ఉన్నవి. ఇక్కడ రోగులు మా రోగాలు తగ్గుతాయని వచ్చి మరెన్నో రోగాల బారిన పడి ప్రాణంతకరంగా మారుతుంది. మీరు, మీ డి ఎం హెచ్ ఓ ప్రతి హాస్పిటల్ సందర్శించి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ను కోరారు. నిబంధనలకు అనుగుణంగా లేని, నిబంధనలను పాటించని హాస్పిటల్స్ పై చట్టపరమైన చర్యలు చేపట్టి సీజ్ చేయవలసిన అవసరం చాలా ఉందని అన్నారు. దయచేసి ఒకసారి జిల్లా కలెక్టర్ పరిశీలన చేయాలని, పరిశీలన చేస్తున్న సమయంలో ఒక వీడియో గ్రాఫర్ ను పెట్టి ప్రతిదీ వీడియో షూట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా డి ఎం హెచ్ ఓ, మీరు విధులను నిజాయితీగా నిర్వహించాలని కోరారు. తద్వారా మోసానికి ఆర్థిక దోపిడీకి గురవకుండా లింగ నిర్ధారణలు జరగకుండా మెరుగైన వైద్య సేవలు ప్రజలు పొందే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాం అని అశోక్ వేముల తెలియజేశారు.

## ముంపు ముప్పు తప్పదా.. బల్కాపూర్ నాలాలో వ్యర్థాలు యథాతథం



**చట్టం, ఖైరతాబాద్ :** జీహెచ్ఎంసీ లాంగ్ స్టాండింగ్ ఇంజనీరింగ్ అధికారుల అలసత్వం కారణంగా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. నాలాలో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో వరద ముంపునకు గురయ్యే అవకాశం కనిపిస్తోంది. దీంతో ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించి, వరద ముంపు తప్పించాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో నాలాల్లో వ్యర్థాలు పేరుకుపోయి అనేకసార్లు బస్తీలు వరద ముంపునకు గురయ్యాయి. నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన జీహెచ్ఎంసీ అలసత్వం ప్రదర్శిస్తుండటంతో వరద ముంపు కష్టం తీరేలా కనబడటం లేదు. ఖైరతాబాద్ సర్కిల్ 17 పరిధిలోని తుమ్మల బస్తీలో ఉన్న బల్కాపూర్ నాలా రెండు నెలల వ్యవధిలో వరద రెండుసార్లు ముంపునకు గురైంది. హడావిడి చేసిన సర్కిల్ జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వాటిని తొలగించేందుకు ఎక్స్‌వేటర్‌ను నాలాలో దించి తొలగించే ప్రయత్నం చేయగా మరోసారి కురిసిన భారీ వర్షానికి ఆ యంత్రం వరద వ్యర్థాలు కూరుకుపోయి మూలాన పడింది. కిందపడి, మీదపడి ఆ యంత్రాన్ని బయటికి తీయగలిగారు. కానీ వ్యర్థాలను మాత్రం అలాగే వదిలేశారు. ఫలితంగా మరోసారి తుమ్మల బస్తీ బల్కాపూర్ నాలా మరోసారి వరద పొంచి ఉంది. అది అధికారుల నిర్లక్ష్యమేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్లు మారుతున్నారు కానీ ఆ అధికారుల సీట్లను కదిలించే ధైర్యం చేయలేకపోతున్నారని అంటున్నారు. ఇప్పటికైనా సదరు లాంగ్ స్టాండింగ్ అధికారులు స్పందించి నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి వరద ముంపు తప్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పాహేల్గం దాడిని నిరసిస్తూ మోస్రా లో ముస్లింల ర్యాలీ




**చట్టం న్యూస్ మోస్రా :** కశ్మీర్ పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాద దాడిని నిరసిస్తూ మోస్రా మండల కేంద్రంలో మైనార్టీలు అంబేడ్కర్ విగ్రహం నుంచి మోస్రా బస్ స్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ముర్దాబాద్ హిందుస్థాన్ జిందాబాద్ అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. మోస్రా మండల్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు షేక్ ఇంతియాజ్ మాట్లాడుతూ కాశ్మీర్లో జరిగిన పిరికిపంద చర్యలకు నిరసిస్తూ మైనారిటీ సోదరులు నిరసన వ్యక్తం చేశారు. ఇస్లాం ఎన్నటికి ఇలాంటి చర్యలను అంగీకరించదన్నారు. ఉగ్రవాద అంతానికి పూర్తి మద్దతు ఉంటుందని ఈ దాడికి పాల్పడిన ముష్కరులను కఠినమైన శిక్ష విధించి శిక్షించాలని భారత ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మోస్రా మండల్ మాజీ కో ఆప్షన్ షేక్ ఫెరోజ్ ,మండల మైనార్టీ నాయకులు ఎండీ ఇస్మాయిల్, షేక్ మతిన్, షేక్ అలీమ్, అబ్దుల్ ఖాదర్, అబ్దుల్ గఫార్, కెసిఆర్ మాక్బుల్ , ఎండి కరీం, షేక్ షాకీర్, చాంద్ పాషా, జావీద్, ఇబ్రహీం ఖురేషి, సమీర్, అబ్బు అపాన్, మహమ్మద్ అవేస్, అర్బజ్ , సయ్యద్ అహ్మద్, ఇక్రమ్, షబ్బీర్, సయ్యద్ అనీఫ్, అమీర్, దానిష్ మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువవికాసం పథకంలో జర్నలిస్టులకు ప్రత్యేకంగా రుణాలు కేటాయించాలి



**చట్టం కోరుట్ల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎలాంటి జీతభత్యాల లేకుండా నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిస్వార్థంగా సేవా చేస్తున్న జర్నలిస్ట్ లకు ప్రత్యేకంగా రుణాలు కేటాయించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ టీ ఎస్ జేయు ఎన్ యు జె ఐ కోరుట్ల నియోజకవర్గ ఉపాధ్యక్షులు పఠాన్ ఫిరోస్ ఖాన్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే గొప్ప ఉద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ఉన్నత చదువులు చదివి జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగుతున్న వారికి ప్రత్యేక అవకాశం కల్పించినట్లయితే వారి ఆర్థికభివృద్ధికి ప్రోత్సహించినట్టు అవుతుందని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్ట్ జీవితాలు మారలేదన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో నాణ్యత, పరిశుభ్రతను పాటించాలి

**చట్టం /హనుమకొండ:** ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో నాణ్యమైన భోజనం అందించాలని, పరిశుభ్రతను పాటించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి బస్టాండ్ ప్రాంగణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఓ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ లోని ఆహార పదార్థాలను పరిశీలించారు. క్యాంటీన్ నిర్వహకులతో మంత్రి మాట్లాడారు. అనంతరం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుచేసిన ప్రదేశం ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం కాబట్టి మంచి ఆహారంతో పాటు పరిశుభ్రతను పాటిస్తూ ప్రత్యేకతను చాటాలన్నారు. అనంతరం ప్రయాణ ప్రాంగణంలో ఉన్న ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ అధికారులు, ఆర్టీసీ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు పారదర్శకంగా చేపట్టండి



**చట్టం, ముధోల్ :** ఇందిరమ్మ ఇళ్ల సరైన లబ్ధిదారులకు ఎంపిక చేయాలి. అని బి ఆర్ ఎస్ నాయకులు విఠల్ కాంబ్లే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీని సక్రమంగా నియమించకపోడం వల్ల సరైన లబ్ధిదారులకు న్యాయం జరగదని BRS నాయకులు విఠల్ కాంబ్లే అన్నారు. ఈ రోజు బొరేగం గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ద్వారా ఎంపిక చేసిన సరైన లబ్ధిదారులకు న్యాయం జరగలేదని ఇందిరమ్మ ఇళ్ల పరిశీలక అధికారి రవీందర్ దృష్టికి తీసుకొచ్చారు. లబ్దిదారుల ఎంపిక విషయంలో సరైన లబ్దిదారులకు ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సరైన లబ్దిదారులతో ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేశారు.

## తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో డ్రగ్స్ పై అవగాహన




**చట్టం, తూప్రాన్:** తూప్రాన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన పై సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ లక్ష్మీ మాట్లాడుతూ మత్తు మందు సేవించి చదువుకునే విద్యార్థులు యువత తమ పచ్చని జీవితాలు నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా సూచించారు. సోమవారం యువతకు వారి తల్లి దండ్రులకు పోలీస్ స్టేషన్ ఆవరణలో అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ప్రజలకు పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ సలక్షన్ గౌడ్, అశోక్, పాస్టర్ సాల్మన్ రాజ్ మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హామీ నెరవేర్చిన నారాయణ్ రావు పటేల్



**చట్టం, కుంటాల :** కుంటల మండలం ఓల గ్రామంలో ఒక నెల క్రితం షార్ట్ సర్క్యూట్ వల్ల మూడు ఇండ్లు దగ్ధం అవ్వడంతో నారాయణ్ రావు పటేల్ అక్కడికి చేరుకొని ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇపిస్తాను అని హామీ ఇచ్చారు. ఆ బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పుడు రావడంతో ఆ బాధితులు భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ కి మర్యాదపూర్వకంగా కలిసి మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాం సార్ అని బాధితులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే, రంజిత్ రాకేష్, అమృత్ ఎండి యూసుఫ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ అందరికీ స్ఫూర్తిదాయకం




**చట్టం, కుబీర్:** నిర్మల్ జిల్లా కుబీర్ మండల్ కస్త్ర గ్రామంలో సోమవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోస్లే నారాయణరావు పటేల్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విశ్వరత్న భారతరత్న పరమ పూజ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలో అతి పెద్ద రాజ్యాంగాన్ని లిఖించిన ఒకే ఒక వ్యక్తి ఆ రాజ్యాంగం వలనే మనం స్త్రీలకు గౌరవం ఓటు హక్కు అనేక పదుల పైన ఉన్న మంటే వారి స్ఫూర్తిదాయకమని తెలిపారు. యువత ముత్తు పదార్థాలు కు బానిసలు కాకుండా బుద్ధుని చూపిన సన్మార్గంలో నడుస్తే వారి జీవితం సుఖమయంగా ఉంటుందని తెలిపారు. కార్యకర్తలు కుబీర్ మండల్ జనరల్ సెక్రటరీ పానాది శివాజీ సిహెచ్ సాయబ్రావ్ వారితో పాటు సాంగి ప్రకాష్ షాని లక్ష్మణ్ మోహన్ సందీప్ సంజు రాహుల్ గంగారం భీమ్రావు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పహెల్గంలో ఉగ్రదాడికి నిరసనగా క్రైస్తవుల నిరసన




**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదులు టూరిస్టులపై దాడి చేసినందుకు వేములవాడ క్రైస్తవులు నిరసన తెలిపారు. వేములవాడ పట్టణంలోని మునిసిపల్ ఆఫీసు నుంచి తెలంగాణ చౌక్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మరియు పాస్టర్లు మాట్లాడుతూ మతాలు వేరువేరు అయినా భారతదేశంలో భాయి భాయిగా కలిసి ఉన్న మనుషుల మధ్య పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. మరియు ఇట్లాంటి చర్యలకు పాల్పడద్దని వేములవాడ క్రైస్తవ పాస్టర్లు పేర్కొన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి యాదవ విద్యావంతుల వేదిక




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** పహల్గామ్ లో దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని యాదవ విద్యావంతుల వేదిక సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవత్వం లేకుండా మనిషిని మనిషి చంపుకోవడం ఎంతవరకు న్యాయమని, ఉగ్రవాదులను టెర్రరిస్టులను దేశం నుండి తరుమాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు గౌర్రె మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి ఉండ్రాళ్ళ రాజేశం, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య, టౌన్ అధ్యక్షులు పయ్యావుల ఎల్లం, దాసరి శ్రీనివాస్, బాల్ నర్సయ్య, రాములు, బాలమల్లు, చంద్రశేఖర్, యాదగిరి, అనిల్ కుమార్, నర్సింలు, గంధం రాజు, బొల్లు రాము తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవులు ,పిల్లల పట్ల తల్లిదండ్రుల బాధ్యత



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** వేసవి సెలవులు పిల్లలకు ఆటపాటలతో, స్నేహితులతో సరదాగా గడిపే సమయం. కానీ నేడు, చాలా మంది పిల్లలు ఈ సమయాన్ని సెల్ ఫోన్లకే పరిమితం చేస్తున్నారు. వినోదం కోసం, ఆటల కోసం లేదా సామాజిక మాధ్యమాల కోసం గంటల తరబడి ఫోన్లలో మునిగిపోతున్నారు. ఇలా ఎక్కువగా సెల్ ఫోన్ ఉపయోగించడం వారి శారీరక, మానసిక మరియు సామాజిక ఎదుగుదలపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది.

**అధికంగా సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రభావాలు:**

కంటి సమస్యలు ఎక్కువసేపు చిన్న స్క్రీన్‌ను చూడటం వల్ల కళ్ళు పొడిబారడం, మంటగా ఉండటం, దృష్టి మందగించడం వంటి సమస్యలు వస్తాయి.

**నిద్రలేమి :** ఫోన్ల నుండి వచ్చే నీలి కాంతి నిద్రను ప్రేరేపించే హార్మోన్ అయిన మెలటోనిన్‌ను తగ్గిస్తుంది. దీనివల్ల నిద్ర సరిగా పట్టకపోవడం, ఆలస్యంగా నిద్రపోవడం వంటి సమస్యలు వస్తాయి. బరువు పెరగడం ఎక్కువసేపు కూర్చొని ఫోన్ చూడటం వల్ల శారీరక శ్రమ తగ్గిపోతుంది. అనారోగ్యకరమైన ఆహారం జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, ఫ్రైడ్ ఫుడ్ తీసుకోవడం కూడా బరువు పెరగడానికి దారితీస్తుంది.

**వెన్ను నొప్పి మరియు ఇతర నొప్పులు :** ఎక్కువసేపు ఫోన్ చూడటం వల్ల మెడ నొప్పి, వెన్ను నొప్పి మరియు ఇతర కండరాల నొప్పులు వస్తాయి. ఏకాగ్రత తగ్గడం నిరంతరం నోటిఫికేషన్‌లు రావడం , విపరీతంగా ఆన్లైన్ గేమ్స్ మరియు వివిధ యాప్‌లను మారుస్తూ ఉండటం వల్ల ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తి తగ్గుతాయి.

**ఆందోళన మరియు ఒత్తిడి :** సామాజిక మాధ్యమాల్లో ఇతరుల జీవితాలను చూసి తమ జీవితంతో పోల్చుకోవడం వల్ల పిల్లల్లో ఆందోళన మరియు ఒత్తిడి పెరుగుతాయి.

**నిరాశ మరియు ఒంటరితనం :**

స్నేహితులతో మాట్లాడటానికి బదులుగా ఆన్‌లైన్‌లో ఎక్కువ సమయం గడపడం వల్ల ఒంటరితనం మరియు నిరాశ భావనలు కలుగుతాయి. ఆత్మవిశ్వాసం తగ్గడం : ఆన్లైన్ గేమ్స్ ఆడుతున్న సందర్భంలో ఇతరుల చేతిలో ఓడిపోయినప్పుడు పిల్లలు తమ గురించి తక్కువగా భావించుకొని తమకు ఏదీ రాదు ఏమీ చేయలేము అనే ఆత్మ న్యూనత భావంతో ఆత్మవిశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

**సామాజిక ప్రభావాలు**

మానవ సంబంధాలు బలహీనపడటం : నేరుగా స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో మాట్లాడటానికి సమయం కేటాయించకపోవడం వల్ల సంబంధాలు బలహీనపడతాయి. సామాజిక నైపుణ్యాలు తగ్గడం: ఇతరులతో ఎలా మాట్లాడాలి, ఎలా ప్రవర్తించాలి అనే విషయాలపై అవగాహన తగ్గుతుంది.

**ఆటలు మరియు ఇతర కార్యకలాపాలకు దూరం కావడం:** శారీరక శ్రమ కలిగించే ఆటలు మరియు ఇతర సరదా కార్యకలాపాలకు పిల్లలు దూరంగా ఉంటారు.

**దీనిని అధిగమించే మార్గాలు :**

**సమయ పరిమితి విధించడం :** పిల్లలు రోజులో ఎంతసేపు సెల్ ఫోన్ ఉపయోగించాలో తల్లిదండ్రులు స్పష్టమైన నియమాలు పెట్టాలి. టైమర్‌లను ఉపయోగించడం లేదా నిర్దిష్ట సమయాలను కేటాయించడం మంచిది. నో సెల్ ఫోన్ జోన్ : భోజనం చేసేటప్పుడు, నిద్రపోయే ముందు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఉన్నప్పుడు సెల్ ఫోన్‌లను ఉపయోగించకుండా ఉండాలి.

**ప్రత్యామ్నాయ కార్యకలాపాలను ప్రోత్సహించడం :** కేవలం ఆటలు మరియు వినోదం మాత్రమే కాకుండా, కొంత సమయం చదువుకు, కొత్త విషయాలు నేర్చుకోవడానికి కూడా కేటాయించాలి. ఉదాహరణకు, పిల్లలను పుస్తకాలు చదవమని ప్రోత్సహించడం, విజ్ఞాన సంబంధిత కార్యక్రమాలకు తీసుకెళ్లడం లేదా ఇంటి వద్దనే చిన్నచిన్న ప్రయోగాలు చేయడం వంటివి చేయవచ్చు. పిల్లలను ఆటలు ఆడటానికి, చదవడానికి, బొమ్మలు గీయడానికి, సంగీతం నేర్చుకోవడానికి లేదా ఇతర సృజనాత్మక కార్యకలాపాలలో పాల్గొనడానికి ప్రోత్సహించాలి. శారీరక శ్రమ మరియు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పిల్లలు రోజంతా ఇంటికే పరిమితం కాకుండా ఆరుబయట ఆడుకునేలా ప్రోత్సహించాలి. ఇది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి చాలా ముఖ్యం. క్రీడలు, సైకిల్ తొక్కడం లేదా స్నేహితులతో కలిసి ఆడుకోవడం వంటి వాటికి అవకాశం కల్పించాలి.

**కుటుంబంతో గడిపే సమయాన్ని పెంచడం :**

వేసవి సెలవులు కుటుంబ బంధాలను బలపరుచుకోవడానికి ఒక మంచి అవకాశం. తల్లిదండ్రులు తమ పిల్లలతో ఎక్కువ సమయం గడపాలి. వారితో కలిసి భోజనం చేయడం, సినిమాలు చూడటం లేదా విహారయాత్రలకు వెళ్లడం వంటివి చేయవచ్చు. ఇలా చేయడం వల్ల పిల్లలకు ప్రేమ మరియు భద్రతా భావం కలుగుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలతో ఎక్కువ సమయం గడపాలి. కలిసి సినిమాలు చూడటం, బయటకు వెళ్లడం లేదా బోర్డు ఆటలు ఆడటం వంటి కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల పిల్లలు ఫోన్‌కు దూరంగా ఉంటారు.

**ఆసక్తికరమైన వేసవి శిబిరాలు మరియు శిక్షణ తరగతులు :** వేసవిలో పిల్లలను వివిధ ఆసక్తికరమైన శిబిరాలు (సమ్మర్ క్యాంప్స్) లేదా ప్రత్యేక తరగతుల్లో (కళలు, క్రీడలు మొదలైనవి) చేర్పించడం వల్ల వారు కొత్త విషయాలు నేర్చుకుంటారు మరియు ఫోన్‌ను ఉపయోగించడానికి సమయం ఉండదు.

**ఆదర్శంగా ఉండటం :** తల్లిదండ్రులు కూడా తమ సెల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించుకోవాలి. పిల్లలు తమ తల్లిదండ్రులను ఆదర్శంగా తీసుకుంటారు కాబట్టి, వారు ఫోన్‌కు దూరంగా ఉంటే పిల్లలు కూడా దానిని అనుసరిస్తారు.

**సెల్ ఫోన్ యొక్క ప్రయోజనాలు మరియు నష్టాల గురించి వివరించడం :** పిల్లలకు సెల్ ఫోన్ యొక్క మంచి మరియు చెడు ప్రభావాలను అర్థమయ్యేలా చెప్పాలి. ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించాలి.

**నియంత్రణ యాప్‌లు :** కొన్ని మొబైల్ యాప్‌లు పిల్లల సెల్ ఫోన్ వినియోగాన్ని నియంత్రించడానికి సహాయపడతాయి. వాటిని ఉపయోగించి సమయ పరిమితులు విధించవచ్చు మరియు కొన్ని అనుచితమైన కంటెంట్‌ను నిరోధించవచ్చు. వేసవి సెలవులు పిల్లల అభివృద్ధికి చాలా ముఖ్యమైనవి. ఈ సమయంలో వారు కొత్త విషయాలు నేర్చుకోవాలి, శారీరకంగా చురుకుగా ఉండాలి మరియు సామాజికంగా కలవాలి. తల్లిదండ్రులు మరియు విద్యా సంస్థలు కలిసి పనిచేయడం ద్వారా పిల్లలు సెల్ ఫోన్లకు బానిస కాకుండా ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన వేసవిని గడిపేలా చూడవచ్చు. పిల్లల భద్రత మరియు ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వేసవిలో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వారికి అవగాహన కల్పించాలి. అలాగే, వారు ఆడుకునే ప్రదేశాలు సురక్షితంగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. మొత్తం మీద, వేసవి సెలవులు పిల్లలకు ఒక గొప్ప అనుభవాన్ని అందించాలి. తల్లిదండ్రులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం ద్వారా ఈ సెలవులను పిల్లల ఎదుగుదలకు మరియు ఆనందానికి ఉపయోగపడేలా చేయవచ్చు. వారు కేవలం సంరక్షకులుగా కాకుండా, స్నేహితులుగా మరియు మార్గదర్శకులుగా ఉంటూ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేయగలరు.అశోక్ పోగు సైకాలజిస్ట్ & మోటివేషనల్ స్పీకర్జ నరల్ సెక్రటరీ ఆఫ్ తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్

## చరిత్రలో నిలిచిపోయేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ

- పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**చట్టం రామగుండం :** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కుంభమేళ తరహాలో జరిగిందని బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ సభ చరిత్ర లో నిలిచిపోతుందని సభను విజయవంతం చేసినవారందరికి కృతజ్ఞతలు రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కేసీఆర్ వెంట ఉన్నారని, మొన్నటి ఎన్నికల్లో మోసపోయామని , నిన్న ఎల్కతుర్తిలో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిరూపించిందన్నారు. రామగుండం నియోజకవర్గం ఒక ఉద్యమాల పురిటిగడ్డగా పేరొందిందని, ఉద్యమ సమయంలో ఏ పిలుపిచ్చిన ప్రభంజనంలా తరలివచ్చిన ప్రజానీకం నిన్నటి రజతోత్సవ సభకు 5 వేల మంది జనం ఈ ప్రాంతం నుండి తరలివచ్చి విజయవంతం చేసినందుకు, వారిని సభకు తరలించడంలో కష్టించిన మాజీ ప్రజా ప్రతినిధులకు, గులాబీ సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగురవేసే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగడానికి వస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీసి అడగాలన్నారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించిన రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరోజే కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పుచేసామన్న భావనలో తెలంగాణ ప్రజానీకం ఉందని, మళ్ళీ కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు అని అన్నారు.. ఈ విలేఖరుల సమావేశంలో నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు,గోపు ఐలయ్య యాదవ్, కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణి,బోడ్డు రవీందర్ ముద్దసాని సంధ్యారెడ్డి, నీరటి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, అచ్చే వేణు, మెతుకు దేవరాజు, నూతి తిరుపతి సట్టు శ్రీనివాస్ బుర్ర వెంకన్న ఆవునూరి వెంకటేష్ కర్రీ ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావుపూలే సినిమా ధియేటర్లలో విడుదల పట్ల హర్షం



**చట్టం కోరుట్ల :** హైదరాబాద్ కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బొడ్డుపల్లి కృష్ణ, చింతకింది కుమారస్వామిల హర్షాతిరేకం సోమవారం వారు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ అన్ని అడ్డంకులను అధిగమించిన తర్వాత భారతదేశం అంతటా కొన్ని సన్నివేశాలకు సంబందించి బ్రాహ్మణ సంఘాల అభ్యంతరాల మేరకు సీబిఎఫ్సీ దాదాపు 30 నిముషాల సినిమాను కట్ చేసిందని మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే ప్రారంభించిన సంఘ సంస్కరణ చరిత్ర నిజంగా ప్రశంశించదగినదని కట్స్ తర్వాత కూడా, సినిమా అద్భుతంగా చూడదగ్గదిగా ఉందని దర్శకుడు అద్భుతంగా తీర్చి దిద్దారని వ్యర్థపదార్దాలతో మభ్యపెట్టి ఆడపిల్లలను చక్రాల బండిలో పాఠశాలకు తీసుకురావడం వంటి కొన్ని సన్నివేశాలు సినిమా వ్యతిరేకుల హృదయాలను తాకయని బ్రాహ్మణ పూజారి లేకుండా సత్య శోధన్ సమాజ్ జరిపిన వివాహాలను సమర్ధించే కోర్టు సన్నివేశం వీక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఫోటోగ్రాఫి అద్భుతంగా ఉందని భార్యభర్తల సంబంధాన్ని వర్ణించే ఈ పాట అసాధారణమైనదని ప్రేక్షకులు అద్భుతమైన పూలే జంట గురించి ఆలోచిస్తూ ధియేటర్ నుండి బయటకు వస్తున్నారని మొత్తం మీద అనగారిన వర్గాల అభ్యున్నతికి పూలే దంపతులు సమాజానికి చేసిన అమూల్యమైన సహకారం, బాలికల విద్య, అంటరాని పిల్లలకు పాఠశాలలు, రైతుల సమస్యలు, వితంతువులను,శిశువులను రక్షించడం అతని ఇంటినుండి నీరు అందించడం ద్వారా అంటరానితనాన్ని తొలగించడం చాలా చక్కగా చిత్రికరించబడ్డాయని క్లుప్తంగా చెప్పాలంటే ఈ సినిమా తీసిన దర్శక నిర్మాతలకు అభినందనలు తెలియజేస్తున్నామని ఇది ఒక మాస్టర్ పీస్ దానిని వెండిపై చూడాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు ఆదరించాలని వారు కోరారు. హైదరాబాద్ లో ఇది పీవీఆర్ ఇనాక్స్, కాచిగూడ, పీవీఆర్ ఇనాక్స్, పంజాగుట్ట, అత్తాపూర్ లో విడుదల చేయబడిందని వారు తెలిపారు.

## మూడుపాయలు కథలపుస్తకం

**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** వెన్నెలసాహితీ సంగమం సిద్దిపేట ఆధ్వర్యంలో మేడే రోజుసాయంత్రం 5 గంటలకు సిద్దిపేట శివానుభవ మండపంలో సంస్థ వార్షికోత్సవం మూడుపాయలు కథలపుస్తకం ఆవిష్కరణ సభజరుగుతుంది అనంతరం మేడే కవిసమ్మేళనం జరుగుతుంది. ఈకార్యక్రమంలో ప్రముఖ కథారచయితలు శిరంశెట్టి కాంతారావు, డా. బి. వి. ఎన్. స్వామి, కొండి. మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారు. కావున కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని సోమవారం ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వంగర నరసింహారెడ్డి, పర్కపెల్లి యాదగిరి, కొండిమల్లారెడ్డి, తాళ్ళయేసురాజు, మోరమోహన్, త్రివిక్రమశర్మ, ఉమా శంకర్, పాల్గొన్నారు.



## ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలి..

- అదనపు కలెక్టర్ విక్టర్....



(చట్టం ప్రతినిధి కామారెడ్డి): ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించే వెంటనే డిస్పోస్ చేయాలని అన్నారు. ఈ రోజు ప్రజావాణి లో (95)అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓ వీణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయం హుండీ లెక్కింపులో గోల్మాల్..



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా మిక్నూర్ మండలంలోని దక్షిణాది కాశీ గా పేరుగాంచిన సిద్ది రామేశ్వర ఆలయంలో హుండీ లెక్కింపులో గోల్మాల్ జరిగినట్లు తెలిసింది. ఈనెల 22న దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విజయ్ రామరావు ఆధ్వర్యంలో మంగళవారం రోజు సిబ్బందితో హుండీ లెక్కింపు చేశారు. ఇదిలా ఉండగా లెక్కింపు చేస్తుండగా ఆలయ ఉద్యోగి ఒకరు నోట్ల కట్టను బయటకు తీసుకెళ్లడం జరిగింది. దీనిని గమనించిన ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి సదరుద్యోగి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తను వెంటనే ఆ నోట్ల కట్టను తిరిగి జమ చేయడం జరిగింది. దీనిపై చైర్మన్ ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీధర్ కూడా ఫిర్యాదు చేశారు. ఈ విషయం ఆలస్యంగా సోమవారం వెలుగులోకి వచ్చింది.

## గర్భిణీ మహిళలకు రక్తదానం



**చట్టం, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** భద్రాచలం పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలలో పర్ణశాలకు చెందిన చెందిన గర్భిణీ మహిళ మానసకు కొంత రక్తస్రావం అవడంతో వైద్యులు ఎమర్జెన్సీగా రక్తం ఎక్కించారని సూచించారు. రక్తం కోసం ట్రస్టును ఆశ్రయించగా వెంటనే స్పందించి ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు ప్రభుత్వ ఉపాధ్యాయులు మోహన్ కుమార్ A పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసి గర్భిణీ మహిళను ఆదుకున్నారు.. ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్ట్ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజావాణికి 80 దరఖాస్తులు

- ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి..
- అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**చట్టం, సూర్యాపేట ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మంది రంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్య క్రమంలో 80 దరఖాస్తు లను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో అత్యధికంగా భూ సమస్యల పై, హౌజింగ్ పై దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. తాసీల్దార్లు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. వివిధ శాఖలకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నవని, వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 32, హౌజింగ్ 10, మున్సిపాలిటీ 6, డి ఆర్ డి ఏ 4, డి డబ్ల్యు ఓ 3 ఇతర శాఖలకు సంబందించినవి 25 మొత్తం 80 దరఖాస్తులు వచ్చినవని వీటిని త్వరతగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, కలెక్టరేట్ ఎలక్షన్ సూపరిండెంట్ శ్రీనివాసరాజు, డీఎస్ఓ రాజేశ్వరరావు, డి ఎం హెచ్ ఓ కోటాచలం, డీ బ్ల్యూఓ నరసింహారావు, ఎస్ సి కార్పొరేషన్ సంక్షేమ అధికారి లత, ఎల్డియం బాపూజీ, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, సీపీఓ కిషన్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com